
# లింగంపల్లి ఫ్లైఓవర్‌కు ప్రొఫెసర్ జయశంకర్ పేరు పెట్టాలి



త్వరలో అందుబాటులోకి రానున్న లింగంపల్లి ఫ్లైఓవర్ కు తెలంగాణ సిద్ధాంత కర్త, ప్రొఫెసర్ జయశంకర్ సార్ పేరును పెట్టాలని బీఆర్ ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్ డిమాండ్ చేశారు. తెలంగాణ కోసం నిరంతరం శ్రమించి ఎన్నో త్యాగాలు చేసిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ అని కొనియాడారు.ప్రత్యేక రాష్ట్రము సాధించే వరకు మొక్కవోని దీక్షతో కృషి చేసారని తెలిపారు.

తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం \ ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | బుధవారం 05 మార్చి 2025 | పేజీలు-18



# ఆ మూడు జిల్లాల్లే టాప్

## తెలంగాణను పోషిస్తున్న ఆ మూడు

హైదరాబాద్

తెలంగాణలో కేవలం మూడు జిల్లాలు మాత్రమే మంచి స్థానంలో ఉన్నాయి. రాష్ట్రంలో తొలి మూడు స్థానాల్లో నిలిచాయి. తెలంగాణలో 33 జిల్లాలు ఉన్నాయి. వీటిలో ఆర్థిక ఉత్పత్తిలో ముందంజలో ఉన్నవి సాధారణంగా పెద్ద నగరాలు లేదా ఔద్యోగిక కేంద్రాలుగా ఉంటాయి.దేశ అభివృద్ధి స్థూల జాతీయ ఉత్పత్తి(జీడీపీ)పై ఆధారపడి ఉంటుంది. జీడీపీ పెరిగితే దేశం ఆర్థికంగా అభివృద్ధి చెందుతుంది. ఏటా దేశంలో జీడీపీపై కేంద్రం నివేదిక విడుదల చేస్తుంది. రాష్ట్రాలు, జిల్లాల వారీగానూ కేంద్ర ఆర్థిక శాఖ నివేదిక ఇస్తుంది. 2022?23 కు సంబంధించిన నివేదికను తాజాగా విడుదల చేసింది. ఇందులో తెలంగాణలో కేవలం మూడు జిల్లాలు మాత్రమే మంచి స్థానంలో ఉన్నాయి. రాష్ట్రంలో తొలి మూడు స్థానాల్లో నిలిచాయి. తెలంగాణలో 33 జిల్లాలు ఉన్నాయి. వీటిలో ఆర్థిక ఉత్పత్తిలో ముందంజలో ఉన్నవి సాధారణంగా పెద్ద నగరాలు లేదా ఔద్యోగిక కేంద్రాలుగా ఉంటాయి.

## మంత్రివర్గ విస్తరణపై

# ప్లాన్ బీ

హైదరాబాద్



తెలంగాణ మంత్రివర్గ విస్తరణపై.. చాలామంది మంది నేతలు ఆశలు పెట్టుకున్నారు. అమాత్య పదవి కోసం ఇప్పుడు వాళ్లంతా సరికొత్త వ్యూహాన్ని ఫాలో అవుతున్నారు. ప్రస్తుతం ప్రభుత్వంలో ఆరు బెర్తులు ఖాళీగా ఉండగా.. వీటిని దక్కించుకోవడం కోసం నేతలు వ్యూహ ప్రతివ్యూహాలు సిద్ధం చేసుకుంటున్నారు. నేరుగా మంత్రి పదవి కావాలని అడుగుతూనే..

- మిగతా 2లో

# ఎన్నికల ఫలితాలను సిఎం సమీక్షించుకోవాలి



ప్రస్తుత ఎమ్మెల్సి ఎన్నికల్లో కాంగ్రెస్ ఆశించిన ఫలితాలు రాలేవాని ఎందుకు గల కారణాల ను సిఎం రేవంత్ రెడ్డి సమీక్షించు కోవాలని సిపిఐ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కార్యదర్శి ఉమా మహేష్ అన్నారు. సిపిఐ మక్దుంనగర్ సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ గతంలో అధికారంలో ఎవరు ఉంటే వారికే అను కూలంగా ఫలితాలు వచ్చేవని కానీ నేడు అది తలకిందులుగా మారి ప్రతిపక్షాలు గెలచు కోవడం ప్రజలో వస్తున్న మార్పును చూపిస్తుందని,

# మంత్రివర్గ విస్తరణపై ప్లాన్ బీ

-మొదటిపేజీ తరువాయి

ప్లాన్ ఃలో భాగంగా మరో ఎత్తుగడ వేస్తున్నారు. దీనిపై పార్టీలో ఆసక్తికర చర్చ మొదలైంది. ఇంతకీ మంత్రి పదవి రేసులో ఉన్న నేతలు ఎవరు.. వాళ్లు అనుసరిస్తున్న స్ట్రాటజీ ఏంటి..తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్ ఏర్పడి.. ఏడాదిన్నర కావొస్తోంది. ఇప్పటికీ పూర్తి స్థాయిలో మంత్రివర్గం లేకుండానే.. ప్రభుత్వం రన్ అవుతోంది. ఖాళీగా ఉన్న బెర్తులను భర్తీ చేయాలని పార్టీ అధిష్ఠానం భావిస్తోంది. దీంతో ఖాళీగా ఉన్న ఆరు స్థానాల కోసం.. భారీ పోటీ కనిపిస్తోంది. ఇప్పటికే ఢిల్లీ వెళ్లి కొంతమంది నేతలు? అధిష్ఠాన పెద్దల ముందు తమ మనసులో కోరిక బయట పెట్టుకున్నారు. ఇదంతా ఒక వైపు చేస్తూనే.. మరోవైపు ప్లాన్ ః ఫాలో అవుతున్నారు. మంత్రి పదవి విషయంలో పార్టీపై ఒత్తిడి తీసుకొచ్చేందుకు రెడీ అవుతున్నారు. ఇదే ఇప్పుడు పార్టీలో కొత్త చర్చకు దారి తీస్తోంది.ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి.. మంత్రి పదవిపై కన్నేశారు. ఎప్పటి నుంచో ప్రయత్నాలు చేస్తున్నారు. ఐతే ఇప్పుడు ప్లాన్ ః ఫాలో అవుతున్నారు. మంత్రి పదవి విషయంలో రంగారెడ్డి జిల్లాకు అన్యాయం చేయొద్దనే నినాదం అందుకున్నారు. రాష్ట్ర జనాభాలో 42శాతం జనాభా.. ఒక్క ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోనే ఉందని.. దీంతో తనకు మంత్రిపదవి ఇవ్వాలని కోరుతున్నారు. తనకు మంత్రి పదవి ఇచ్చేందుకు సామాజిక సమీకరణాలు అడ్డుగా మారితే.. తాను రాజీనామా చేసేందుకు కూడా సిద్ధమంటున్నారు.తన నియోజకవర్గం నుంచి పార్టీ ఎవరిని సూచిస్తే వారిని గెలిపిస్తానని.. వారికైనా మంత్రి పదవి కట్టబెట్టాలని సూచిస్తున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్ రావు కూడా ఇదే వరుసలో ఉన్నారు. జిల్లాలో పార్టీ కోసం పడిన కష్టాన్ని లెక్కలోకి తీసుకోవాలని.. తనకు కేబినెట్‌లో ఛాన్స్ ఇవ్వాలని పట్టుబడుతున్నారు. మంత్రి పదవి దక్కకపోతే.. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని పార్టీ సీనియర్లు, సన్నిహితుల దగ్గర చెప్తున్నారట.ఇక మంత్రి పదవుల విషయంలో.. గతంలో తమకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, గడ్డం వివేక్ పట్టుబడుతున్నారు. దీనికి సంబంధించి ఇప్పటికే పార్టీ అగ్రనేతలను కలిసి.. తమకిచ్చిన హామీలను గుర్తు చేశారు. భువనగిరి పార్లమెంట్ గెలిపించుకొని వస్తే మంత్రి పదవి ఛాన్స్ ఉంటుందని.. లోక్‌సభ ఎన్నికల సమయంలో కోమటిరెడ్డి రాజగోపాల్‌కు పార్టీ పెద్దలు హామీ ఇచ్చారట.ఆ విషయాన్ని పదేపదే గుర్తుచేస్తూ.. పార్టీపై ఒత్తిడి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారు రాజగోపాల్. ఇక బీజేపీ నుంచి కాంగ్రెస్‌లోకి వచ్చేప్పుడు తనకు మంత్రి పదవి హామీ ఇచ్చారని.. దాన్ని నిలబెట్టుకోవాలని చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ కూడా పార్టీపై ప్రెషర్ పెంచినట్లు తెలుస్తోంది. ఇక అటు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావు కూడా.. రాహుల్ కోటరి నుంచి ఒత్తిడి తీసుకొస్తున్నారట.ఇక అటు ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య కూడా.. యాదవ సామాజికవర్గానికి కేబినెట్‌లో స్థానం కల్పించాలని ఒత్తిడి తీసుకొస్తున్నారు. ఉమ్మడి ఏపీలో యాదవ సామాజికవర్గానికి ఖచ్చితంగా అవకాశం ఉండేదని.. ఇప్పుడు తనకు అవకాశం కల్పించాలని పట్టినపట్టు వీడడం లేదని టాక్. ఇక ఈ మధ్య సీనియర్ నేత వీహెచ్ ఇంట్లో మున్నూరు కాపు సామాజికవర్గ నేతల సమావేశం జరిగింది. మున్నూరుకాపు ఈక్వేషన్‌లో భాగంగా.. మంత్రి పదవి కోసం ఆది శ్రీనివాస్ కూడా ఒత్తిడి పెంచుతున్నారనే టాక్ వినిపిస్తోంది. ఓవరాల్‌గా అగ్రనేతలను కలవడం, విన్నపాలు వినిపించుకోవడంతో పాటు.. పార్టీ మీద ఒత్తిడి తీసుకువచ్చేలా ప్లాన్ బీతో నేతలు సరికొత్త వ్యూహాల అమలు చేస్తున్నారు. మరి ఇది వర్కౌట్ అవుతుందో లేదో చూడాలి

# ప్రజా సమస్యలపై ప్రత్యేక ఫోకస్

**హుస్నాబాద్ :** మండలాల్లో వ్యక్తిగత సమస్యలు గ్రామాల సమస్యల పై తక్షణ పరిష్కారానికి చొరవ సమస్యల పరిష్కారానికి క్యాంప్ ఆఫీస్ వేదికగా రోజంతా వినతుల స్వీకరణ. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్ళండి సంక్షేమ పథకాలు అందని వారి వివరాలు సేకరించండి. మండలాల వారికి ఏర్పాటు చేసిన ప్రత్యేక గ్రీవెన్స్ లో మంత్రి పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ నియోజకవర్గానికి శాసన సభ్యుడిగా గెలిచిన తరువాత మంత్రి పొన్నం ప్రభాకర్ తనదైన మార్కు చూపుతున్నారు. ఇప్పటికే ప్రతి మండలంలో అభివృద్ధి వేగంగా పరుగులు పెడుతుండగా అభివృద్ధి తో పాటు ప్రజా సమస్యల పై మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక దృష్టి సారించారు. ఒక రోజు మొత్తం మండలాల వారీగా ప్రత్యేక సమయాన్ని కేటాయించి వారికి ఉన్న వ్యక్తిగత సమస్యలు ఆయా గ్రామాలు, మండలాల వారీగా ఉన్న సమస్యల పై హుస్నాబాద్ క్యాంప్ కార్యాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ వినతులు స్వీకరించారు. అక్కడే పలు అంశాలతో అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారం చేశారు. మరిన్ని సమస్యల పై పరిష్కారానికి మార్గాలు చూపుతూ తానున్నంటూ భరోసానిచ్చారు. ప్రధానంగా సమస్యల్లో తమకు ఉపాధి అవకాశాలు కల్పించాలని చదువుకున్న యువకులు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. విద్య వైద్యం, ఉపాధి కల్పన, సాగునీరు అందించడమే తమ ప్రథమ కర్తవ్యంగా ముందుకు పోతున్న మంత్రి పొన్నం ప్రభాకర్ నియోజకవర్గంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపర్చడానికి నేడు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మెగా జాబ్ మేళా ను ఏర్పాటు చేశారు. ఇప్పటికే గతంలో ఏర్పాటు చేసిన జాబ్ మేళా ద్వారా 5 వేల మంది నిరుద్యోగ యువత కు ఉపాధి కల్పించారు. దాంతో పాటు వ్యక్తిగత సమస్యల పరిష్కారానికి వెంటనే చొరవ చూపారు. వేసవి కాలం ప్రారంభమైందని గ్రామాల్లో తాగునీటి సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అటు అధికారులకు ఇటు గ్రామశాఖ అధ్యక్షులకు సూచించారు. గ్రామాల్లో ఉన్న పార్టీ ముఖ్య నేతలకు పలు అంశాల పై సూచించారు. గ్రామాల్లో ఏ సమస్య అన్న తమ దృష్టికి తీసుకురావాలని తమ కార్యాలయంలో నిరంతరం సిబ్బంది పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. గ్రామాల్లో ఇప్పటికే పెద్ద ఎత్తున రోడ్ల నిర్మాణం జరుగుతుందని సూచించారు. యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నామని, గౌరవెల్లి గండిపల్లి ప్రాజెక్టు కాలువల భూసేకరణ వేగంగా జరుగుతుందని త్వరలోనే ఈ ప్రాజెక్టు ల ద్వారా సాగునీరు అందిస్తామన్నారు. నియోజకవర్గంలో పారిశ్రామిక కారిడార్ ఏర్పాటు చేసి ఉద్యోగ ఉపాధి



అవకాశాలు కల్పిస్తామని వెల్లడించారు. ఇంకా గ్రామాల్లో రోడ్లు అవసరం ఉన్నాయా అని ఆరా తీశారు. పలు గ్రామాల్లో నూతన గ్రామ పంచాయతీభవనాలు, కమ్యూనిటీ హాల్ లు, పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన అంశాలను మంత్రి వద్దకు తీసుకొచ్చారు. గ్రామాల్లో పాత కొత్త నేతలు సమన్వయం చేసుకొని పని చేయాలని పార్టీ కోసం కష్టపడి పని చేసిన ప్రతి ఒక్కరికీ మంచి అవకాశాలు వస్తాయని సూచించారు. గ్రామాల్లో ప్రజల చేత నేతలు మంచి పేరు తెచ్చుకోవాలని, గ్రామాల్లో పార్టీ మరింత బలోపేతం దిశగా తీసుకోవాలని ఆదేశించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేయడమే లక్ష్యంగా అన్ని మండల అధ్యక్షులు గ్రామ శాఖ అధ్యక్షులు అనుబంధ సంఘాల నేతలు పని చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేస్తుందని సంక్షేమ పథకాలపై గ్రామాల్లో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. మహిళలకు ఆర్టీసీ లో ఉచిత ప్రయాణం,200 యూనిట్ల ఉచిత విద్యుత్ ,500 కి గ్యాస్,సన్న వడ్ల కు 500 రూపాయల బోనస్ అమలు చేస్తున్నామని గ్రామాల్లో ఇవి రాని వారు వెంటనే అధికారుల వద్ద పిర్యాదు చేయాలని సూచించారు. ఇందుకు పార్టీ నేతలు వారికి అండగా ఉండాలన్నారు.రైతులకు 2 లక్షల రుణమాఫీ పూర్తి చేశామని ఇంకా ఎవరికైనా రెండు లక్షల లోపు రుణమాఫీ పూర్తి కాకపోతే వెంటనే వ్యవసాయ అధికారులను కలిసి వివరాలు ఇవ్వాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక జరుగుతుందని ఇల్లు లేని వారికే మొదటి ప్రాధాన్యత కల్పిస్తున్నామని పేర్కొన్నారు. గత ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని ఇప్పుడు అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు అందిస్తున్నామని ఎన్నికల కోడ్ అయిపోయిన తరవాత కొత్త రేషన్ కార్డులు వస్తాయని పేర్కొన్నారు. ఇప్పటికే భూమి లేని ఉపాధి కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులు విడుదల అయ్యాయని ఎవరికైనా భూమిలేని ఉపాధి కూలీలకు డబ్బులు జమ కాకపోతే తెలిపాలని సూచించారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

**టేక్మాల్ (ప్రజాజ్యోతి ప్రతినిధి) :**

విద్యార్థిని విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మక శక్తిని వెలికి తీసి భవిష్యత్తులో విద్యార్థిని విద్యార్థులు ఉన్నత విద్యావంతులుగా రాణించాలనే ఉద్దేశ్యంతో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఏర్పాటు చేశామని మండల విద్యాధికారి సుజాత అన్నారు.మండల పరిధిలోని బొడ్మట్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల విద్యాధికారి సుజాత, పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు స్వప్న మాట్లాడుతూ..తరగతి గదిలో ఉపాధ్యాయులు ఎదుర్కొనే సమస్యలను స్వయంగా విద్యార్థులు తెలుసుకుంటారని బోధన అనుభవం అనేది విద్యార్థులకు ప్రాథమిక తరగతుల లోనే కలగాలన్నారు. ఉపాధ్యాయ వృత్తి పట్ల అంకితభావం ఏర్పడాలని ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఎంఈఓ సుజాత తెలిపారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ గా అఖిల ,జిల్లా విద్యాధికారి గా ప్రణీత్, మండల విద్యాధికారి గా హర్షిత, ప్రధానోపాధ్యాయురాలు గా స్పందన, ఉపాధ్యాయులుగా స్రవంతి, అనురాధ, సిందూజ, దుర్గా



భవాని, పూజ, మానుష, హారిక, స్వప్న, అనసుజ,అక్షర,అభిలాష్ , మోహన్, సుధాకర్, విఘ్నేష్, భాస్కర్,దుర్గా ప్రసాద్, రంజిత్ కుమార్, శ్రీనివాస్, శ్రీశాంత్, శివ, ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఛైర్మెన్ కొటంగారి యాదమ్మ, పాఠశాల ఉపాద్యాయులు, లత, అశోక్, నాగరాణి, దశరథ్, కృష్ణ, మౌలానా తదితరులు పాల్గొన్నారు.

---

## అంగరంగ వైభవంగా శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో దుదస్తంభ ప్రతిష్టాపన మహోత్సవం

**– చండీ హోమంలో పాల్గొని ప్రత్యేక పూజలు బండి రమేష్, యుగంధర్ రెడ్డి**

**బాలానగర్, మార్చి 04 (ప్రజా జ్యోతి) :**

కూకట్ పల్లి నియోజకవర్గం, బాలానగర్ డివిజన్‌లోని చెరబండ రాజునగర్‌లో మంగళవారం జరిగిన చండీ హోమంలో కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్, ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాధిరెడ్డి యుగంధర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ చెరబండ రాజునగర్‌లోని ప్రసన్నాంజనేయ స్వామి వారి దేవాలయం ప్రాంగణంలో జరుగుతున్న చండీ యాగం ఒక మంచి కార్యక్రమం అని అన్నారు. చండీ యాగంతో సకల భక్తుల యొక్క కష్టాలు తీరిపోయి, సుఖశాంతులతో జీవిస్తారని ఆ భగవంతుడు కరుణా కటాక్షాలు కురిపిస్తాడని అన్నారు. ఆలయ అభివృద్ధికి భక్తులు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. చండీ హోమనికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనడంతో చక్కటి ఆధ్యాత్మిక వాతావరణం నెలకొందని అన్నారు. భక్తి భావాన్ని మరింత పెంపొందించే ఆలయ ధర్మకర్తల మండలి కృషి చేయాలని



పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కొండకింది పుష్పా రెడ్డి, ఓల్డ్ బోయిన్ పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ నల్లొల్ల రాజేందర్, ఫిషర్ మెన్ కమిటీ వైస్ చైర్మన్, బాలానగర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఆకుల నరేందర్ ముదిరాజ్, ఫతేనగర్ డివిజన్ దళిత నేత చిటకోరు క్రిష్ణ, కూకట్ పల్లి మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లిగారి లక్ష్మయ్య, మాజీ కౌన్సిలర్ నల్లాల రమేష్, ఎ బ్లాక్ అధ్యక్షుడు నాగిరెడ్డి, జెల్ల శివ, తదితరులు పాల్గొన్నారు.

---

# ఎన్నికల ఫలితాలను సిఎం సమీక్షించుకోవాలి

**కుత్బుల్లాపూర్ మార్చ్ 4 (ప్రజా జ్యోతి )**

ప్రస్తుత ఎమ్మెల్సి ఎన్నికల్లో కాంగ్రెస్ ఆశించిన ఫలితాలు రాలేవాని ఎందుకు గల కారణాల ను సిఎం రేవంత్ రెడ్డి సమీక్షించు కోవాలని సిపిఐ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కార్యదర్శి ఉమా మహేష్ అన్నారు. సిపిఐ మక్దుంనగర్ సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ గతంలో అధికారంలో ఎవరు ఉంటే వారికే అను కూలంగా ఫలితాలు వచ్చేవని కానీ నేడు అది తలకిందులుగా మారి ప్రతిపక్షాలు గెలచు కోవడం ప్రజలో వస్తున్న మార్పును చూపిస్తుందని, కావున సిఎం ప్రస్తుత ఫలితాల




పై సమీక్షా చేసుకోవాలని ముక్యంగా గత ఎన్నికల సందర్భంగా ఉద్యోగులకు ఇచ్చిన ఓల్డ్ పెన్షన్ స్కీం హామీ పై మాట్లాడక పోవడం వల్ల ఉపాధ్యాయులు నేడు తిరస్కరించారాని కావున గత ఎన్నికలో ఏవైతే హామీ ఇచ్చారో వాటి అమలు కొరకు ఇప్పటికైనా వాటి అమలుకొరకు పునుకోవాలని, అదే విదంగా గత ప్రభుత్వ హయాంలో ఏవిదంగానైతే ప్రభుత్వ భూములు కబ్జా జరిగాయో నేడు మళ్ళీ అదే కబ్జాదారులు దర్జాగా కబ్జాలను చేస్తున్నారని దీనికి స్థానిక కాంగ్రెస్ నాయకుల అండదండలు ఉన్నాయనే ప్రచారం జరుగు తుందని, దాని వల్ల ప్రజల్లో గత బిఆరఎస్‌కు నేటి కాంగ్రెస్ ప్రభుత్వానికి తేడా లేదని భావిస్తున్నారని దీని వల్ల బీజేపీ బలపడే ప్రమాదం ఉందని కావున సిఎం వెంటనే ప్రభుత్వ భూములను, చేరువులను కబ్జాదారుల నుండి వెన్నకి తీసుకోవడం, అలాగే గత హామీలైన పెన్షన్, రుణమాఫీ, రైతుబంధు అందరికి అందిస్తేనే రానున్న ఎన్నికలో గెలుస్తారని లేకపోతే ఓడిపోతారని కావున సమయం ఉన్నపుడల్లా సిపిఐ నాయకులతో సమావేశాలు ఏర్పాటు చేసి కార్మికులు, రైతులు, నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలిసుకొని తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. అలాగే గత ఎన్నికల సమయంలో సిపిఐ మిత్రపక్షానికి 2 ఎమ్మెల్సి స్థానాలు ఇస్తామని ఇచ్చినా హామీని నిలపెట్టుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కార్యవర్గ సభ్యులు హరినాథ్ రావు, శ్రీనివాస్, కౌన్సిల్ సభ్యులు సామెల్, రవి, ముసలయ్య లు ఉన్నారు.

---

## ప్రభుత్వ సిటీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం



ప్రభుత్వ సిటీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవనీ పురస్కరించుకొని తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు కృష్ణ యాదవ్ గారి అధ్యక్షతన సిటీ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ శుక్ల గారిచే మహిళా దినోత్సవ పోస్టర్ని రిలీజ్ చేయడం జరిగింది. సిటీ కళాశాల మహిళా ప్రొఫెసర్ల అందరిని ఈ ఉత్సవ కార్యక్రమంలో ఉత్సవంతంగా పాల్గొనాలని కృష్ణ యాదవ్ గారు పేర్కొనడం జరిగింది. అదేవిధంగా రెండు రోజులు జరిగే మహిళా ఉత్సవ కార్యక్రమంలో భాగంగా సాంస్కృతిక, క్రీడా కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొనాలని కృష్ణ యాదవ్ గారు పేర్కొన్నారు, అదేవిధంగా ఈ కార్యక్రమాన్ని తెలంగాణ గజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ చాలా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని ప్రభుత్వ పెద్దలు ఈ కార్యక్రమాన్ని హాజరవుతున్నారని మీరందరూ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనాలని పేర్కొన్నారు. సీనియర్ ప్రొఫెసర్లు అవధానం సుజాత, శాంతి, సుదక్షణ, రజిత, కమల సుధారాణి, రమాదేవి తదితర మహిళ ప్రొఫెసర్లు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం



ఈరోజు ఇరిగేషన్ డిపార్ట్మెంట్, జల సౌధ బిల్డింగ్ నందు మహిళా దినోత్సవ కార్యక్రమం గురించి అక్కడి మహిళా సిబ్బందికి వివరించి వాల్ పోస్టర్ అందజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా ప్రెసిడెంట్ ఎం బి కృష్ణ యాదవ్, సెక్రెటరీ అబ్దుల్ ఖాదర్, జాయింట్ సెక్రెటరీ మొహమ్మద్ గౌస్, పబ్లిసిటీ సెక్రటరీ శ్రవణ్ కుమార్, ఇంజనీర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీకాంత్, మహిళా సిబ్బంది కవిత, స్రవంతి, శృతి ,సంధ్య, పూర్ణిమ ,శిఖ, అనిత, శ్రీలత ,విజయలక్ష్మి, జ్యోతి, లిఖిత తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ ఉమెన్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఆధ్వర్యంలో నిర్వహించే మహిళాదినోత్సవ వేడుక

**ముఖ్య అతిథిగా రావాలని మాజీ డిప్యూటీ మేయర్ ఆహ్వాన పత్రిక.**

**కుత్బుల్లాపూర్ మార్చ్ 4(ప్రజా జ్యోతి )**

నిజాంపేట్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో మర్యాద పూర్వకంగా కలిసి ఈనెల 07-03-2025 శుక్రవారం రోజు



నిజాంపేట్‌లో సప్తపది గార్డెన్స్‌లో ఆదర్శ ఉమెన్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఆధ్వర్యంలో జరగనున్న మహిళాదినోత్సవ వేడుకకు ముఖ్య అతిథిగా రావాలని ఆహ్వానించిన ఆదర్శ ఉమెన్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు చలసాని భారతి, శ్రీలత, పద్మ, సుజాత, నాగలక్ష్మి తదితరులు.

## తెలంగాణ జన సమితి కార్మిక విభాగం గ్రేటర్ హైదరాబాద్ సానిటరీ శాఖ ఇన్చార్జిగా ఆకుల పద్మ నియామకం



**కూకట్ పల్లి, మార్చి 04 (ప్రజా జ్యోతి) :**

తెలంగాణ జన సమితి కార్మిక విభాగం గ్రేట్ హైదరాబాద్ సానిటరీ శాఖ ఇన్చార్జిగా మేడ్చల్ మల్కాజ్గిరిలోని కూకట్ పల్లి కి చెందిన ఆకుల పద్మ నియమితులయ్యారు. ఈ మేరకు అందుకు సంబంధించిన నియామక పత్రాన్ని తెలంగాణ జన సమితి వ్యవ స్థాపకులు కోదండరాం, రాష్ట్ర కార్మిక విభాగం అధ్యక్షులు ఆకుల శ్రీనివాస్, రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి పల్లె వినయ్ కుమార్ చేతుల మీదుగా ఆకుల పద్మ అందుకున్నారు. ఈ సందర్భంగా ఆకుల పద్మ మాట్లాడుతూ తనపై నమ్మకంతో గ్రేటర్ పరిధిలోని కార్మిక విభాగం సానిటరీ శాఖ ఇన్చార్జిగా నియమించిన తెలంగాణ జన సమితి వ్యవస్థాపకులు కోదండరాంకు, రాష్ట్ర అధ్యక్ష కార్య దర్శులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రేటర్ పరిధి లోని కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ పరిష్కారం కోసం పాటుపడతానన్నారు. అనంతరం కోదండరాం తో పాటుగా ఆకుల శ్రీనివాస్, పల్లె వినయ్ కుమార్ లను పద్మ శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు.

## నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి:

**కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ**



**కుత్బుల్లాపూర్ మార్చ్ 4(ప్రజా జ్యోతి )**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన నాయకులు, కార్యకర్తలు,సంఘం సభ్యులు కుత్బుల్లాపూర్ నియోజక వర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసారు ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరిం చాలని ప్రజలు విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని ప్రజలందరికీ ప్రతిరోజు అందుబాటులో ఉంటానని తెలిపారు. గౌరవనీయులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టి అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కె.పి వివేకానంద దృష్టికి తీసు కెళ్లి వారి సహాయ సహకారాలతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

# లింగంపల్లి ప్లైఓవర్ కు ప్రొఫెసర్ జయశంకర్ పేరు పెట్టాలి

**- కెసిఆర్ కృషితోనే లింగంపల్లిలో ప్లైఓవర్ నిర్మాణం**
**- బీఆర్ఎస్ సీనియర్ నేత రవీందర్ యాదవ్ వెల్లడి**




**శేరిలింగంపల్లి, మార్చ్ 04 (ప్రజాజ్యోతి):**

త్వరలో అందుబాటులోకి రానున్న లింగంపల్లి ప్లైఓవర్ కు తెలంగాణ సిద్ధాంత కర్త, ప్రొఫెసర్ జయశంకర్ సార్ పేరును పెట్టాలని బీఆర్ ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్ డిమాండ్ చేశారు. తెలంగాణ కోసం నిరంతరం శ్రమించి ఎన్నో త్యాగాలు చేసిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ అని కొనియాడారు.ప్రత్యేక రాష్ట్రము సాధించే వరకు మొక్కవోని దీక్షతో కృషి చేసారని తెలిపారు.భవిష్యత్తు తరాలకు స్ఫూర్తి దాయకంగా నిలిచిన ప్రొఫెసర్ జయశంకర్ సార్ పేరును వెంటనే ప్రభుత్వం లింగంపల్లి ప్లైఓవర్ కు పెట్టాలన్నారు. తెలంగాణ మహనీయులను భవిష్యత్తు తరానికి తెలిసేలా ప్రభుత్వం కృషి చేయాలనీ విజ్ఞప్తి చేశారు. లింగంపల్లి ప్లైఓవర్ కు ప్రొఫెసర్ జయశంకర్ పేరును పెట్టాకే ప్రారంభించాలని వెల్లడించారు. ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహారింస్తే పోరాటం చేస్తామని హెచ్చరించారు. నాడు సీఎంగా కెసిఆర్ చేసిన కృషి ఫలితంగా లింగంపల్లి ప్లైఓవర్ పనులు ప్రారంభం అయ్యాయని గుర్తు చేశారు.కేంద్రంను ఒప్పించి లింగంపల్లి ప్రజల ట్రాఫిక్ కష్టాలు తీర్చేందుకు ప్రయత్నం చేసారని రవీందర్ యాదవ్ అన్నారు. లింగంపల్లిలో నూతనంగా నిర్మించిన ప్లైఓవర్ కు వెంటనే ప్రభుత్వం ప్రొఫెసర్ జయశంకర్ సార్ పేరును పెట్టి తెలంగాణపై తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని తెలిపారు. ప్రొఫెసర్ జయశంకర్ సార్ పేరు పెట్టక పోతే పోరాటం తప్పదని రవీందర్ యాదవ్ హెచ్చరించారు.

## ఇంటర్ పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ తెలిపిన డాక్టర్ ప్రేమ్ కుమార్.

**- ప్రతి విద్యార్థి ఎలాంటి టెన్షన్ కి గురి కాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలి**
**- ప్రతి విద్యార్థి కూడా సమయానికి పరీక్ష సెంటర్లకు వెళ్లాలి**

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) మర్చి 04:**

జోగులాంబ గద్వాల జిల్లా లో ఉన్న ప్రతి విద్యార్థులు మార్చి 5 నుండి 20వ తేదీ వరకు జరిగే ఇంటర్ మొదటిసంవత్సరం,రెండవ సంవత్సరం పరీక్షలను రాసే ప్రతి ఒక్కరు ఆత్మ విశ్వాసంతో రాసి మంచి మార్కులు సాధించాలని ఎటువంటి భయం లేకుండా ఎక్కువగా టెన్షన్ గురి కాకుండా పరీక్షలు రాసి మంచి ఫలితాలు సాధించాలని సామాజిక విప్లవకారుడు డాక్టర్ ప్రేమ్ కుమార్ విద్యార్థులకు తెలిపారు.ప్రతి సబ్జెక్టు నిశితంగా పరిలించి చదివి, గుర్తుంచుకొని పరీక్ష లో మెరుగైన ఫలితాలు పొందాలని ఆశించారు కఠినమైన సబ్జెక్ట్స్ నోట్స్ ప్రిపేర్ చేసుకొని, ప్రాక్టీస్ చేయడం వల్ల బాగా గుర్తుంటుందని ఆయన తెలిపారు. అలాగే ఏదైనా సబ్జెక్ట్స్ మంచి ఫలితం రానప్పుడు నిరాశ, నిస్పృహాలుకు లోనూ కాకుండా



ఇంతటి వరకే మీ లైఫ్ అయిపోదు మళ్ళీ ప్రయత్నించాలని ప్రతి విద్యార్థి మంచి మార్కులతో ఇంటర్ పూర్తి చేసుకొని పై చదువులకి వెళ్ళాలని ఒక ప్రకటనలో డాక్టర్ ప్రేమ్ కుమార్ ప్రతి విద్యార్థులకు తెలిపారు.

## ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులను పరిష్కరించాలి:జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్




**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి మార్చి04:**

ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులను పరిష్కరించడానికి చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. మంగళవారం జిల్లా కేంద్ర మున్సిపాలిటీలో కమిషనర్ భోగీస్వర్ అధ్యక్షతన ఎల్ ఆర్ ఎస్ ఫీజులో 25% రాయితీ పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.ఈ సదస్సుకు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మున్సిపాలిటీ పరిధిలో ప్రత్యేక బృందాలు క్షేత్రస్థాయిలో పరిశీలించి ఎలాంటి సమస్యలు లేని వాటిని వెంటనే పరిష్కరించాలని సూచించారు.2020 లో దరఖాస్తు చేసుకున్న వారికి అప్పటి మార్కెట్ వాల్యూ ప్రకారమే ఫీజు ఉంటుందని, ఇది మంచి అవకాశమని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. కమిషనర్ , టీపీఓ సమన్వయం చేసుకుని ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. కాగా సదస్సులో పలువురు రియల్ వ్యాపారులు తమ సందేహాలను ప్రస్తావించారు.వారి సందేహాలను టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ కిరణ్ కుమార్ నివృత్తి చేశారు.ఈ సదస్సుకు టౌన్ బిల్డర్లు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు,ఎల్ టీ పీలు, డాక్యుమెంట్ రైటర్లు, ప్లాటు యజమానులు పాల్గొన్నారు.అనంతరం కలెక్టర్ మున్సిపాలిటీలో ని ఎల్ ఆర్ ఎస్ హెల్ప్ డెస్క్ ను, కాల్ సెంటర్ ను పరిశీలించారు.

# జయప్రదం చేయాలి అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని

**అలంపూర్, మార్చి 04 (ప్రజా జ్యోతి) :**

ఈ నెల 8న జిల్లా వ్యాప్తంగా జరిగే అంతర్జాతీయ మహిళా దినోత్సవాఎన్ని జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జి.రాజు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మహిళల హక్కులను రక్షించేందుకు లింగ వివక్షను తగ్గించేందుకు ఈ ఏడాది మహిళా దినోత్సవం ప్రత్యేకంగా పార్టీ ఆధ్వర్యంలో జరుపనున్నట్లు తెలిపారు. మార్చి 8న మనువాద వ్యతిరేకంగా కార్యాచరణ రూపొందించనున్నట్టు తెలిపారు. స్వతంత్ర ఉద్యమంలో దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన స్వతంత్ర సమరయోధులు భగత్ సింగ్, సుకుదేవ్, రాజ్ గురు వర్ధంతిని మార్చి 23న నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామాలలో నిర్వహించి యువతకు వారి త్యాగాల గురించి తెలియజేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# అక్రమంగా లారీలలో సరిహద్దులు దాటుతున్న ధాన్యం

**– విజిలెన్స్ అధికారుల దాడులలో పట్టుబడిన అక్రమంగా ధాన్యం తరలిస్తున్న ఆరు లారీలు**

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి మార్చ్ 04 (ప్రజా జ్యోతి):

నారాయణపేట జిల్లా మఖ్తల్ నియోజకవర్గంలోని తెలంగాణ,కర్ణాటక రాష్ట్రల సరిహద్దు ప్రాంతంలోని కృష్ణ చెక్ పోస్ట్ వద్ద విజిలెన్స్, ఎన్ఫోర్స్మెంట్ అధికారులు వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా తెలంగాణ రాష్ట్రం నుండి కర్ణాటకకు అక్రమంగా ప్రభుత్వ అనుమతి పత్రాలు లేకుండా ఆరు లారీలలో వరి ధాన్యం తరలిస్తున్న లారీలను పట్టుకొని క్రిష్ణా పోలీస్ స్టేషన్ కు తరలించారు. విజిలెన్స్ మరియు ఎన్ఫోర్స్మెంట్ అధికారులు క్రిష్ణా చెక్ పోస్ట్ వద్ద వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో అనుమానాస్పదంగా కనిపించిన ఆరు లారీలను తనిఖీ చేసి లారీ డ్రైవర్లను ప్రశ్నించగా ధాన్యం తరలింపునకు ధాన్యం బస్తాలకు సంబంధించిన వే బిల్లులతో పాటు యజమానుల వివరాలు తెలిపే సమయంలో ఇలాంటి పొంతనలేని సమాధానం తెలపడంతో అధికారులు ఆరు లారీలను కృష్ణ పోలీస్ స్టేషన్కు తరలించారు. గత కొన్నాళ్ల నుంచి తెలంగాణ రాష్ట్రంలోని పలు ప్రాంతాల మిల్లర్ల వద్ద ఉన్న వరి ధాన్యాన్ని అక్రమార్కులు రైతుల వద్ద ధాన్యం కొనుగోలు చేస్తున్నట్లు బూటకపు పత్రాలను చూయించి అదే ఆసరాగా చేసుకుని ఇదే క్రమంలో కృష్ణ చెక్ పోస్ట్ సరిహద్దులు దాటించి సొమ్ము చేసుకుంటున్నట్లు తెలియడంతో ఎన్ఫోర్స్మెంట్ డీఎస్పీ వెంకటేష్,



నారాయణపేట జిల్లా ఎన్ఫోర్స్మెంట్ అధికారి గురు రాజారావు, సీఐ పండరి, ఎస్ ఐ లు ప్రభాకర్, వెంకటేష్ తదితరుల ఆధ్వర్యంలో కృష్ణా చెక్ పోస్ట్ వద్ద పగడ్బందీగా నిఘా ఏర్పాటు చేసి సోమవారం రాత్రి అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా కర్ణాటక కు ఆరు లారీలలో దాదాపు 3,560 బస్తాల వరి ధాన్యం తరలిస్తున్న లారీలను పట్టుకొని విచారించగా సరైన పత్రాలు లేకపోవడంతో ఎన్ఫోర్స్మెంట్ అధికారులు ధాన్యాన్ని తరలిస్తున్న లారీలను కృష్ణ పోలీస్ స్టేషన్కు తరలించడం జరిగింది. అయితే అక్రమంగా కర్ణాటకకు ధాన్యం తరలిస్తున్న లారీలపై కేసు నమోదు చేసుకొని పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకుంటామని విజిలెన్స్ ఓఎస్డీ డీఎస్పీ వెంకటేష్ తెలిపారు. ఈ దాడుల్లో విజిలెన్స్,ఎన్ఫోర్స్మెంట్ అధికారులు పాల్గొన్నారు.

# పరీక్ష కేంద్రాల వద్ద అప్రమత్తంగా ఉండాలి:జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్

**– జిల్లాలో ఇంటర్ మీడియట్ పరీక్ష కేంద్రాల వద్ద 163 బి.ఎన్.యస్.యస్ (144 సెక్షన్) అమలు జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్**

**– పరీక్షా హాల్ లోకి సెల్ ఫోన్లు,ట్యాబ్,పెన్ డ్రైవ్,బ్లూటూత్, వంటివి అనుమతి లేదు**

నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి మార్చి04:

ఈ నెల 05 వ తేది నుండి 22 వరకు జరగనున్న ఇంటర్ పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసు కోకుండా పోలీసు శాఖ అన్ని రకాల పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని మరియు పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పి ఒక ప్రకటనలో తెలిపారు. నారాయణపేట జిల్లాలో 16 పరీక్షా కేంద్రాలలో 8791 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు. ఈ పరీక్షా కేంద్రాల వద్ద 163 బి.ఎన్.యస్.యస్ (144 సెక్షన్) అమలులో ఉంటుందని తెలిపారు. పరీక్ష కేంద్రాల సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్స్, ఇంటర్ నెట్ సెంటర్స్, మరియు చుట్టుపక్కల లౌడ్ స్పీకర్లు, మూసి వేయాలని అన్నారు. పరీక్ష సెంటర్స్ వద్ద నుండి 200 మీటర్ల వరకు




ప్రజలు గుమిగూడ వద్దుని అన్నారు. పరీక్షలకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు హాల్ టికెట్ నందు పొందుపరిచిన విధంగా సమయానికి చేరుకోవాలని అన్నారు. అభ్యర్థులు తమవెంట పరీక్షా హాల్ లోకి సెల్ ఫోన్లు, ట్యాబ్, పెన్ డ్రైవ్, బ్లూటూత్, ఎలక్ట్రానిక్ వాచ్, కాలిక్యులేటర్లు, వాలెట్లు, వంటివి తీసుకువెళ్లడానికి అనుమతి ఉండదని చెప్పారు.పరీక్ష కేంద్రంలోకి వెళ్లేముందే ప్రధాన గేట్ వద్ద తనిఖీలు నిర్వహించే పోలీసు వారికి సహకరించగలరని పేర్కొన్నారు.

# సమస్యలు పరిష్కరించమంటే అరెస్టులా అంగన్వాడి వర్కర్స్,హెల్పర్స్ యూనియన్

స్త్రీ శిశు సంక్షేమ శాఖ (ఐసీడీఎస్) లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ హైదరాబాదులో వినతిపత్రం ఇచ్చేందుకు వెళుతున్న అంగన్వాడీ టీచర్లను, హెల్పర్లను అరెస్టు చేయడం సరైంది కాదని జోగులాంబ గద్వాల జిల్లా అంగన్వాడి వర్కర్స్ మరియు హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మాదమ్మ, ఏమేలమ్మ ఖండించారు. హైదరాబాద్ కు వెళ్లేందుకు ప్రయత్నిస్తున్న అంగన్వాడీ టీచర్లను, హెల్పర్లను మంగళవారం అరెస్టు చేయడం, గృహ నిర్బంధం చేయడం ప్రభుత్వానికి తగదన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ.మినీ సెంటర్లను ప్రధాన సెంటర్లుగా గుర్తించి సంవత్సరం గడిచిన వారికి పెంచిన వేతనాలు ఇవ్వడం లేదన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించడం లేదన్నారు. గత ఆరు సంవత్సరాలుగా ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడం లేదన్నారు. కొత్త నియామకాలు లేకపోవడంతో సెంటర్ నిర్వహణ ఒక్కరిపైనే పడుతుందని వారు తెలిపారు. ఇంచార్జి సెంటర్లకు సంబంధించిన పనులతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నామని వాపోయారు. పాఠశాలలతో పాటు అంగన్వాడీ కేంద్రాలకు వేసే సెలవులను ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. సెంటర్లు కొనసాగితే ఎండ తీవ్రత వల్ల చిన్న పిల్లలు అనారోగ్య సమస్యలు ఎదుర్కోవలసి



వస్తుందన్నారు. వేసవిలో కూడా అనుబంధ ఆహారాన్ని టిహెచ్ఆర్ ద్వారా లబ్ధిదారులకు పంపిణీ చేసే విధంగా ప్రభుత్వం ప్రకటించాలని కోరారు. సమస్యల పరిష్కారం కోసం హైదరాబాదులో జరిగే ప్రజా దర్బార్లో వినతి పత్రం ఇచ్చేందుకు వెళుతున్న అంగన్వాడి టీచర్లను, ఆయాలను ఎక్కడికక్కడ అరెస్టులు చేసి గృహ నిర్బంధం చేయడం ఖండిస్తున్నామన్నారు.అరెస్ట్, గృహనిర్బంధం అయిన వారిలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా నాయకులు సలోమి, ఆది లక్ష్మి, శాంతమ్మ, సీతమ్మ, లక్ష్మి, ఫరీదా, సునీత, శాంత, శ్రీదేవి, నాగేంద్రమ్మ, సోమేశ్వరి, జయమ్మ ,జయలక్ష్మి తదితరులు ఉన్నారు.

## సుభాష్ చంద్రబోస్ నగర్(A), కైసర్ నగర్ లో సిసి రోడ్లు మంజూరైన కాలనీలను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



కుత్బుల్లాపూర్ మార్చ్ 4(ప్రజా జ్యోతి )

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని 125 డివిజన్ సుభాష్ చంద్రబోస్ నగర్(A) మరియు కైసర్ నగర్ లో కాలనీ వాసుల విన్నపం మేరకు 32 లక్షలతో సీసీ రోడ్లు మంజూరైనా సందర్భంగా ఆ బస్తీవాసులతో కలిసి కాలనీ రోడ్లను పరిశీలించడం జరిగింది.. అనంతరం కాలనీవాసులు కూన శ్రీశైలం గౌడ్ కృతజ్ఞతలు తెలిపి హర్షం వ్యక్తం చేశారు.. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.. పదవిలో ఉన్న లేకున్నా ప్రజా శ్రేయస్సు కోసం పని చేస్తానన్నారు. ప్రజల సంక్షేమమే నా సంకల్పం అన్నారు..ఇన్చార్జ్ మంత్రివర్యులు శ్రీ శ్రీధర్ బాబు కాలనీ వాసుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు..ఈ కార్యక్రమంలో బలరాం,రషీద్ బేగ్, పద్మ, లక్ష్మి, మహమ్మద్ తాసిఫ్, లాల్ మహమ్మద్, దుర్గేష్, హైమద్, జమీల్,మహమ్మద్ దావూద్, జబ్బార్, సలీం,అలీమ్, పురుషోత్తం, నరేందర్ రెడ్డి, అబ్దుల్ రజాక్, హబీబ్ రసూల్, కళాధర్ బిలాల్, జాంగిర్ పాటు తదితరులు పాల్గొన్నారు

## అనాధలుగా మారిన చిన్నారులకు అక్షయ రెడ్డి స్కూల్ యాజమాన్యం చేయూత



గద్వాల మార్చి 24(ప్రజా జ్యోతి ప్రతినిధి):

జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం గార్లపాడు గ్రామములో అమ్మ, నాన్న లేక అనాధలుగా మారిన చిన్నారులకు అక్షయరెడ్డి స్కూల్ యాజమాన్యం చేయూత నిచ్చారు. వివరాల్లోకి వెళ్తే మల్దకల్ మండలం చర్లగార్లపాడు గ్రామంలో అనారోగ్యంతో తల్లి, ఆర్థిక ఇబ్బందులతో తండ్రి మృతి చెందగా ముగ్గురు చిన్నారులు అనాథలయ్యారు.గ్రామస్థుల కథనం ప్రకారం కుమ్మరి వీరేశ్, భారతి కుండలు చేస్తూ జీవిస్తున్నారు. భారతి జనవరి 16న అనారోగ్యంతో మృతి చెందింది. భార్య లేని లోటు, ఆర్థిక ఇబ్బందులతో వీరేశ్ గురువారం ఆత్మహత్య చేసుకున్నాడు. తల్లిదండ్రులు మృతి చెందడంతో వారుకున్న ముగ్గురు చిన్నారులు అనాథలయ్యారు. ఆ ముగ్గురు చిన్నారులను ప్రభుత్వం ఆదు కోవాలని గ్రామస్థులు స్థానిక ప్రజా ప్రతినిధులను అఖిలపక్ష నాయకులను వేడుకుంటున్నారు. ఈ ప్రకటనకు స్పందించిన అక్షయ రెడ్డి స్కూల్స్ యాజమాన్యం. ఈ రోజు అనాధలుగా మారిన ముగ్గురు పిల్లలను వారియొక్క పెద్దలతో మాట్లాడి, ఉచితంగా చదువుతో పాటు, బట్టలు, బుక్స్ హాస్టల్ వసతి కల్పిస్తామని అక్షయ స్కూల్ యాజమాన్యం తెలియజేయడం జరిగింది.

## సుద్దకల్ గ్రామ అభివృద్ధికి కృషి చేయండి

– ఎమ్మెల్యేను కలసి వినతి పత్రం అందజేసిన కాంగ్రెస్ నాయకులు



కల్వకుర్తి,మార్చ్ 4 (ప్రజా జ్యోతి):
సుద్దకల్ గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని సుద్దకల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని వారి నివాసంలోకలిసి గ్రామ అభివృద్ధికి నిధులు కేటాయించి గ్రామ అభివృద్ధికి సహకరం చాలని వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సానుకూలంగా స్పందించారన్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా అన్నిటినీ పరిష్కరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఎమ్మెల్యేలు కలిసిన వారిలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాగార్జున గౌడ్, శేఖర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, అశోక్ రెడ్డి, లింగమయ్య, మాజీ సర్పంచ్ వెంకటయ్య గౌడ్, కాశిరెడ్డి, భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

## రామకోటి రామరాజును ఘనంగా సన్మానించిన

– హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, ఎంపీ రఘునందన్ రావు

– 500కోట్ల లిఖిత రామనామాలను పూర్తి చేయించిన సందర్భంగా



రాయపోల్ మార్చి 4 ప్రజా జ్యోతి
సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు మంగళ వారం కొండపోచమ్మ దేవాలయం వద్ద హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ మరియు ఎంపి రఘునందన్ రావు శాలువా కప్పి జ్ఞాపికను అందజేసి రామకోటి రామరాజును ఘనంగా సన్మానించారు. గత 25 సంవత్సరాల నుండి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, అమెరికా లాంటి ప్రాంతాలను లక్షలాది భక్తులచే 500కోట్ల లిఖిత సంఖ్యను దిగ్విజయంగా పూర్తి చేయించి 1000కోట్లకు శ్రీకారం చుట్టిన సందర్భంగా సన్మానించారు. ప్రతి వ్యక్తిని భక్తి మార్గం చూపుతూ, ఎన్నో కష్టాలు అనుభవించి రామనామమే ప్రాణమని నమ్మిన రామకోటి రామరాజుకు రామభక్తి అమోఘమని ప్రత్యేకంగా నమస్కారాలు తెలిపారు ఈ కార్యక్రమం తెలంగాణ జర్నలిస్ట్ రాష్ట్ర అధ్యక్షులు కప్పర ప్రసాద్, కురుమ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు బింగి స్వామి పాల్గొన్నారు.

## శ్రీ సిద్ధలింగ మహాస్వామి జాతర మహోత్సవ గోడపత్రిక ఆవిష్కరణ



–ఉచిత వైద్యం, ఉచిత సామూహిక వివాహాలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి: పీఠాధిపతి శ్రీ పంచమ సిద్ధలింగ మహాస్వామి



మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి మార్చ్ 04 (ప్రజా జ్యోతి):
నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గంలోని మాగనూర్ మండలం నేరడగం గ్రామంలోని శ్రీ సిద్ధిలింగేశ్వర పశ్చిమాద్రి సంస్థాన విరక్తమఠంలో ఈనెల 15,16,17 తేదీలలో అత్యంత వైభవంగా శ్రీ సిద్ధలింగ మహా స్వాముల జాతర మహోత్సవం మరియు మూడవ సిద్ధలింగ మహాసాముల వారి 60వ పుణ్యారాధణ షష్టాబ్ది మహోత్స వాన్ని పురస్కరించుకొని పశ్చిమాద్రి సంస్థాన విరక్తమఠం పీఠాధిపతులు శ్రీ పంచమ్మ సిద్ధలింగ మహా స్వామి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బీ.కొండయ్య,బీఆర్ఎస్ నాయకులు రాజుల ఆశిరెడ్డి,మాజీ జెడ్పిటిసి లక్ష్మారెడ్డి కాంగ్రెస్ నాయకులు చంద్రకాంత్ గౌడ్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గణేష్ నేరడగం మాజీ సర్పంచ్ అశోక్ గౌడ్ వివిధ మఠాల స్వాములతో కలిసి శ్రీ సిద్ధలింగ మహాస్వాముల జాతర మహోత్స వాలకు సంబంధించిన గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భం గా శ్రీ పంచమ సిద్ధలింగ మహాస్వామి మాట్లాడుతూ జాతర మహోత్స వాల సందర్భంగా మఠం ప్రాంగణంలో నిర్వహించే ఉచిత వైద్యం, రక్తదాన శిబిరంతో పాటు శ్రీ సిద్ధ లింగమహాసాముల వారి రథోత్సవం రోజున ఆలయ ప్రాంగణంలో నిర్వహించే ఉచిత సామూహిక వివాహాల లో మీకు తెలిసిన నిరుపేద కుటుంబాలకు చెందిన జంటలకు స్వామి వారి ప్రాంగణంలో కళ్యాణం జరిపించాల్సిందిగా ఆయన కోరారు. అంతేకాకుండా జాతర ఉత్సవాల సందర్భంగా నిర్వహించే ప్రతి ఒక్క సేవా కార్యక్రమంలో ఈ ప్రాంత ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీర్వచనాలు పొందాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బీ.కొండయ్య, బీఆర్ఎస్ నాయకులు రాజుల ఆశిరెడ్డి, మాజీ జెడ్పిటిసి లక్ష్మారెడ్డి కాంగ్రెస్ నాయకులు చంద్రకాంత్ గౌడ్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గణేష్ నేరడగం మాజీ సర్పంచ్ అశోక్ గౌడ్ వివిధ మఠాలకు చెందిన స్వాములు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను వేగవంతం చేయాలి మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎంపి కరీం

పరిగి, మార్చి 04 (ప్రజాజ్యోతి):
మండలంలోని సోండేపూరు,రంగంపల్లి, రూప్ ఖాన్ పెట్, గ్రామ పంచాయతీలను మంగళవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎంపి కరీం సందర్శించారు. దీనిలో భాగంగా ఆయా గ్రామాలలో నర్సరీలను, పారిశుధ్యం పనులను, అంగన్వాడి సెంటర్లను సందర్శించిన అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రూప్ ఖాన్ పెట్ లో జిహెచ్ఎం, ఉపాధ్యాయులు, విద్యార్థుల తోటి మధ్యాహ్న భోజనం చేయడం జరిగింది. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొత్తం విద్యార్థుల సంఖ్య 134 గాను 113 విద్యార్థులు హాజరైనారని 21 విద్యార్థులు గైర్హాజరు అయ్యారని తెలిపారు. అన్ని గ్రామాలలో నర్సరీలకు షెడ్ నెట్ ఏర్పాటు చేసి, నర్సరీలో షిఫ్టింగ్ గ్రేడింగ్ చేసి ఉండాలి అలాగే ప్రతిరోజు వాటరింగ్ జరుగుతుండాలని పంచాయతీ కార్యదర్శులకు,ఫీల్డ్ అసిస్టెంట్ లకు, వన సేవకులకు, ప్రతిరోజు గ్రామంలో అందు బాటులో ఉండి ఉపాధి హామీ యొక్క పనులను వేగవంతం చేయాలని సూచించారు. పరిగి మండలంలో అన్ని గ్రామ పంచాయతీలలో కలిపి 1319 లేబర్ అనగా ఆవరేజ్ గా 35 మంది కూలీలు పనిచేయడం జరుగుతుందని, కానీ మన జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి ప్రతి గ్రామంలో 50 నుండి 100 మంది కూలీలు తప్పకుండా పనిచేయవలని సూచించడం జరిగిందని తెలిపారు. కూలీలకు ఓ ఆర్ ఎస్ పాకెట్లు అందుబాటులో ఉండాలని సంబంధిత ఏఎన్ఎం గార్లకు సూచించారు. ఎండ తీవ్రత ఉన్నందుకు ఉదయమే పనులను పూర్తి చేయాలని తెలియజేశారు. అనంతరం మధ్యాహ్న భోజనంలో భాగంగా జడ్పిహెచ్ఎస్ రూప్ ఖాన్ పేట్ పాఠశాలలో తనిఖీ చేసి విద్యార్థులతో భోజనం చేశారు. మెనూ ప్రకారం భోజనం అందించాలని ప్రధాన ఉపాధ్యా యునికి సూచించారు. సొండే పూర్, మరియు రూప్ ఖాన్ పెట్ అంగన్వాడి సెంటర్లను సందర్శించి అంగన్వాడీ టీచర్లకు మెనూ ప్రకారంగా విద్యార్థులకు భోజనం అందించాలని తెలియ జేశారు.



గ్రామాలలో ఎక్కడైనా నీటి ఇబ్బందులు ఉన్నప్పుడు వెంటనే తగిన చర్యలు తీసుకొని అట్టి పనిని పూర్తి చేయాలని పంచాయతీ కార్య దర్శులకు తెలియజేశారు. త్రాగునీటి సరఫరా మరియు మిషన్ భగీరథ పనులకు సంబంధించిన ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే అట్టి సంబంధిత మండల ఇంజనీర్లకు సమాచారం ఇవ్వాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, జిహెచ్ఎం ఆర్ బాలయ్య, దశరథ, కే ఆనందరావు, రాములు, ఎం సునీత ఉపాధ్యాయులు,వెంకటగిరి, రామచంద్రయ్య గౌడ్, సంతోష, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడి టీచర్లు, ఉపాధి హామీ సిబ్బంది, గ్రామ పంచాయతీల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నవల్గా గ్రామంలో ఎనర్జీఎస్ 15 లక్షల నిధులతో సిసి రోడ్డు పనులు

– మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కలాల్ నరసింహులు గౌడ్



బషీరాబాద్ మార్చి 04 ప్రజాజ్యోతి
బషీరాబాద్ మండలం నవల్గా గ్రామంలో మంగళవారం రోజు ఎనర్జీ ఎస్ 15 లక్షల నిధులతో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కలాల్ నర్సింహులు గౌడ్ సీసీ రోడ్డు పనులు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంలో మండల పార్టీ అధ్యక్షుడు కలాల్ నరసింహులు గౌడ్ మాట్లాడుతూ తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి సహకారంతో బషీరాబాద్ మండలంలో గ్రామాలు తండాలు కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సీసీ రోడ్స్, సైడ్ డ్రై న్స్, ఎనర్జీ ఎస్ డిఎంఎఫ్ నిధులతో గ్రామాలలో అభివృద్ధి పనులు జోరుగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. మా నవల్గా గ్రామానికి 15 లక్షల నిధులు మంజూరు చేసినందుకు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డికి గ్రామం తరపు నుంచి ప్రత్యేక ధన్యవాదాలు అని అన్నారు. మా గ్రామ పెద్దల సహకారంతో ఎమ్మెల్యే ద్వారా మరిన్ని నిధులు తీసుకువచ్చి గ్రామాన్ని అభివృద్ధి లో ముందు ఉంచుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ వెంకటేష్, గ్రామ పెద్దలు ఎనికేకిష్టప్ప, లక్ష్మయ్య గౌడ్, గోపాల్, భీమ్ శంకర్, మల్లమ్మ, సదానంద, గ్రామ పెద్దలు,యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలలో పింగిలి శ్రీపాల్ రెడ్డి విజయం...

**- ప్రతి పిఆర్టియు ఉపాధ్యాయుని విజయం...**

పరిగి, మార్చి 04 (ప్రజాజ్యోతి):

హెూరా హెూరిగా సాగిన ఖమ్మం, నల్గొండ, వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో పిఆర్టియు అభ్యర్థి రాష్ట్ర పిఆర్టియు అధ్యక్షులు పింగిలి శ్రీపాల్ రెడ్డి విజయం ప్రతి పిఆర్టియు ఉపాధ్యాయుని విజయమని ఉపాధ్యాయుల సమస్యల సాధనలో పింగళి శ్రీపాల్ రెడ్డి కృషి మరువలేనిది అని వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి అమర్నాథ్ తెలిపారు. అలాగే పరిగి మండల అధ్యక్షులు డి బుగ్గయ్య మాట్లాడుతూ పిఆర్టియు అంటేనే సమస్యల సాధనలో మొనగాని సంఘం అని ఉపాధ్యాయుల సమస్యల సాధనలో ముందుండే సంఘం అని ఉపాధ్యాయుల సమస్యల సాధనలో అహర్నిశలు శ్రమించిన వ్యక్తి పింగళి శ్రీపాల్ రెడ్డి అని తెలిపారు. పిఆర్టియు అభ్యర్థిగా పింగిళి శ్రీపాల్ రెడ్డి విజయం సాధించిన సందర్భంగా పరిగిలో పిఆర్టియు విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున బాణసంచా కాల్చి ఒకరికొకరు స్వీట్లు తినిపించుకున్నారు అలాగే ఇంతటి గొప్ప



విజయాన్ని సాధించిన శ్రీపాల్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీపాల్ రెడ్డి విజయం కోసం కృషి చేసిన ప్రతి ఒక్క ఉపాధ్యాయుని ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పరిగి మండల అధ్యక్షులు ఉస్మాన్ అలీ ప్రధాన కార్యదర్శి రాకేష్ రాష్ట్ర బాధ్యులు రామాంజనేయులు మధుసూదన్, గోపాల్ నర్సింలు శ్రీనివాస్ ప్రకాష్ శ్రీశైలం వీరేశం కిష్టయ్య వేణు కృష్ణయ్య మరియు జిల్లా బాధ్యులు వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మండల బాధ్యులు ప్రాథమిక సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి

మార్చ్ 4, ఫరూక్నగర్ ( ప్రజా జ్యోతి ) ప్రతినిధి:

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, ఎలాంటి లోటు లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత గురుకుల పాఠశాల ఉపాధ్యాయుల దేనని జిల్లా కలెక్టర్ సి నారాయణరెడ్డి అన్నారు. ఫరూఖ్ నగర్ మండల పరిధిలోని కమ్మదనం సాంఘిక సంక్షేమ గురుకుల పాటశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం ఇచ్చి ప్రిన్సిపాల్ విద్యులత స్వాగతం పలికారు. వంటశాల, విద్యార్థులు వాడే బాత్ రూమ్ లను పరిశీలించారు. వంటలు చేసే పరిసరాలు పరిశుభ్రంగా ఉండడం తో మెస్ ఇన్చార్జి శివజ్యోతిని కలెక్టర్ ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. గురుకుల పాఠశాల ఉపాధ్యాయుల ను ప్రిన్సిపాల్ ను అభినందించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ గురుకులాల విద్యా వ్యవస్థ పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సాధించిందని, కాబట్టి ఎలాంటి లోటుపాట్లు లేకుండా విద్యార్థులకు కావలసిన అవసరాలను తీర్చాలని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడంతో పాటు నాణ్యమైన విద్యను అందించాలని అన్నారు. ఈ పాఠశాలలో ఎంతో మంది విద్యార్థులు ఇప్పటికే గొప్ప ప్రయోజకులుగా తీర్చిదిద్దబడ్డారని ఇక మీదట కూడా అదేవిధంగా విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకునే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. విద్యార్థుల చదువుపై



ప్రత్యేక శ్రద్ధ వహించి మంచి రిజల్ట్ వచ్చే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని వివరించారు. ప్రభుత్వం మెస్ చార్జీలు పెంచి విద్యార్థుల అభ్యున్నతికి ప్రభుత్వం తోడ్పాటు ను అందిస్తుందని అన్నారు. విద్యార్థులకు పెట్టే భోజనంలో నాణ్యతను పాటించాలని అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం పెట్టినప్పుడే వారు చదువుపై ప్రత్యేక శ్రద్ధ వహించడానికి అవకాశం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి ఇంటర్మీడియట్ పరీక్షలు కేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తి





**- పరీక్షలు జరిగే ప్రదేశాలలో (163) BNSS సెక్షన్ అమలు**

**- పరీక్ష కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

కొల్చారం (ప్రజాజ్యోతి )

మార్చి 05 నుంచి 23 వరకు జరగనున్న ఇంటర్మీడియట్ పరీక్షల - 2025 నిర్వహణకు మంగళవారం జిల్లా కేంద్రంలో. కొల్చారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రేపు జరగనున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పరీక్షలకు (30) సెంటర్లలో ఇంటర్ మొదటి సంవత్సరం-6066, రెండవ సంవత్సరం- (6418) మంది విద్యార్థులు పరీక్ష వ్రాయనున్నారని తెలిపారు. ఇందులో జనరల్ 11408 మంది , ఒకేషనల్-1026 మొత్తం జిల్లాలో ఇంటర్మీడియట్ మొదటి, రెండవ సంవత్సరం, ఒకేషనల్ మొత్తం కలిపి-12484 మంది పరీక్షకు హాజరు కావాల్సి ఉందని చెప్పారు. పరీక్ష నిర్వహణ కోసం పరీక్ష కేంద్రాల నియమనిబంధనల ప్రకారం అందులో ఉండాల్సిన మౌలిక వసతుల గురించి ఆరా తీశారు. విద్యార్థులు ఎటువంటి ఇబ్బందీ లేకుండా పరీక్ష రాసేందుకు వీలుగా బెంచీలు, కుర్చీలు, తాగునీరు, మూత్రశాలలు, సీసీ కెమెరాల పనితీరు, తరగతి గదులు, లైటింగ్, ఫ్యాన్లు, విద్యుత్ సరఫరా, తదితరాల వంటి సౌకర్యాలను పర్యవేక్షించి, సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లు పరీక్ష కేంద్రాలకు అనుమతించ రాదన్నారు. పరీక్షలు నిర్వహించి ఏరియాలలో జిరాక్స్ దుకాణాలు మూసివేయాలని పోలీస్ ఎస్కార్ట్ తో ప్రభుత్వ వాహనంలో పరీక్ష పేపర్లను తరలించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట కుల్చారం తాసిల్దార్ గఫార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ విద్యార్థులకు శుభాశిస్సులు

ప్రజా జ్యోతి పుల్కల్ మండల్ మార్చ్ 04



కాశపాగ ఇమ్మయ్య జిల్లా ఎస్సి ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మనిటరింగ్ కమిటీ సభ్యులు ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో పరీక్షలు విద్యార్థిని, విద్యార్థులకు కాశపాగ ఇమ్మయ్య జిల్లా ఎస్సి ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మనిటరింగ్ కమిటీ సభ్యులు.. గారు ఆల్ ది బెస్ట్ చెప్పారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పరీక్షలు రాసే విద్యార్థిని విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో రాయాలని మీరు కష్టపడి చదివిన దాన్ని ఇష్టంతో రాసి మంచి ఉత్తీర్ణత సాధించాలని కోరుకుంటు న్నాను అని మీ మంచి భవిష్యత్తు కి ఇది పునాది లాంటిదని పరీక్షలు బాగా రాసి మీ తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చి వారి కలలను నిజం చేయాలని ఆకాంక్షించారు. అదే విధంగా మంచి ఉత్తీర్ణత సాధించి మ తల్లి తండ్రులకు, మీ అధ్యాపకులకు మంచి పేరు తీసుకరావాలన్నారు.

## సాగునీటి నిర్వహణ సమర్ధవంతంగా అమలు

**- వరిగుంత్తం లో వరి పంట పొలాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



కొల్చారం ( ప్రజాజ్యోతి )04

సాగునీటి నిర్వహణ సమర్ధవంతంగా అమలు చేయడంలో పటిష్ట చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. మంగళవారం కూల్చారం మండల వరిగుంతం గ్రామంలో రైతుల తో వరి పంటను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి నీటిపారుదల పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వేసవికాలంలో వరి పంటకు నీటిపారుదల శాఖ ద్వారా నిర్దేశించబడిన ఆయకట్టుకు సాగునీరు చివరి ఆయ కట్టు వరకు అందుతుందని తెలిపారు ప్రస్తుతం అయితే వరి పంటకు నీటి కొరత లేదని పేర్కొన్నారు. రైతులకు సాగునీరు సరఫరా పై అవసరమైన సహాయాన్ని అందిస్తున్నట్లు ముఖ్యంగా నీటి నిర్వహణ, మోటార్లకు నిరంతర విద్యుత్ సరఫరా వంటి చర్యలు తీసుకోవాలని సూచించారు. అవసరం ఉన్న మేరకు మాత్రమే భూగర్భ జలాలు ఉపయోగించాలని అందుకు వ్యవసాయ అధికారుల సలహాలు తీసుకుని భూగర్భ జలాలను పొదుపుగా ఉపయోగించాలని చెప్పారు. ఎండకాలంలో పంటలను రక్షిం చేందుకు ప్రభుత్వం అన్ని రకాలుగా చర్యలు తీసుకుంటుందని దానికను గుణంగా పని చేయాల్సిన అవసరం ఉన్నదని కలెక్టర్ వ్యవసాయ అధికారులకు అధికారులకు సూచించారు. ఈ కార్య క్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కొమురవెల్లి మల్లన్న ను దర్శించుకున్న హర్యాన రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ,



కొమురవెల్లి, మార్చి 04,(ప్రజాజ్యోతి)

కొమురవెల్లి మల్లికార్జున స్వామి వారిని హర్యానా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ, మెదక్ ఎంపీ రఘునందన్ కలిసి మల్లన్నను దర్శించుకున్నారు. వచ్చిన దత్తాత్రేయకు ఆలయ అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికిన అనంతరం మల్లికార్జున స్వామి వారిని దర్శించుకొని, గర్భాలయంలో శివలింగానికి అభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం మండపంలో పట్నం వేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ అర్చకులు స్వామి వారి శేష వస్త్రాలు, తీర్థ ప్రసాదాలతో అందజేశారు. అనంతరం ఒగ్గ పూజారులు దత్తాత్రేయకు, రఘునందన్‌కు గొంగళ్ళు అందజేశారు. సిద్దిపేట పోలీస్ కమిషనర్ అనురాధ ఆధ్వర్యంలో పోలీసుల గౌరవ వందనాన్ని దత్తాత్రేయ స్వీకరించారు. మల్లికార్జున స్వామి క్షేత్రానికి హర్యానా గవర్నర్, మెదక్ ఎంపీ రఘునందన్ సీపీ అనురాధ ఆదేశాల మేరకు హుస్నాబాద్ ఏసీపీ సతీష్ బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ రామాంజనేయులు, ప్రత్యేక అధికారి రామకృష్ణ, సిద్దిపేట కలెక్టర్ మను చౌదరి, అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్, సిద్దిపేట సీపీ అనురాధ, ఆలయ ప్రధాన అర్చకులు మల్లికార్జున, ఒగ్గు పూజారులు, ఆలయ అధికారులు సిబ్బంది, ధర్మకర్తలు, బీజేపీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## ఏవియేషన్ కార్పొరేట్ కెరీర్ గైడెన్స్ కార్యక్రమ నిర్వహణ



అబ్దుల్లాపూర్ మెట్టు మార్చి04 (ప్రజా జ్యోతి)

ప్రభుత్వ డిగ్రీ కళాశాల హయత్ నగర్‌లో మంగళవారం ఏవియేషన్ రంగంలో ఉపాధి అవకాశాల పై సదస్సు కెరీర్ గైడెన్స్ సెల్ తెలంగాణ స్కిల్ నాలెడ్జ్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సురేష్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ భాను ప్రసాద్ విచ్చేసి మాట్లాడుతూ అన్ని రంగాలలో ఉపాధి అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ముఖ్య వక్తగా రాంబాబు అతోట మాట్లాడుతూ విద్యార్థులు విమానయాన రంగంలో ఉపాధి అవకాశాలు నైపుణ్య అభివృద్ధి వివిధ ప్రభుత్వ కార్పొరేట్ కంపెనీలో ఉద్యోగ అవకాశాలు పై విద్యార్థులకు వివరించారు.కెరీర్ గైడెన్స్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్.దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని, మల్టి నేషనల్ కంపెనీస్ లో కార్పొరేట్ రంగాలలో ఉద్యోగాలు ఉన్నాయని విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాసరెడ్డి, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్. నరసింహ, మక్లా టీఏస్కేసి కోఆర్డినేటర్, నరసింహ, నాగరాజు, మల్లేశం, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజీయే రాచమార్గము 8 న లోక్ ఆదాలత్ సీనియర్ సివిల్ జడ్జి జితేందర్

మెదక్ ప్రజాజ్యోతి, 04 మార్చి-2025




జాతీయ న్యాయసేవాధికార సంస్థ వారి ఆదేశాలమేరకు ఈ నెల 8వ తేదిన మెదక్ జిల్లాలోని అన్ని న్యాయస్థానాలలో లోక్ అదాలత్ నిర్వహించబడుతుంది. సీనియర్ సివిల్ జడ్జి జితేందర్ తెలిపారు. మంగళవారం నాడు మెదక్ కోర్టు ఆవరణ నుండి సీనియర్ సివిల్ జడ్జ్ జితేందర్ ఈనెల 8న జరుగు లోక్ అదాలత్ పై ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీమార్గమే రాచమార్గము అనే సదుద్దేశ్యంతో కక్షిదారులకు త్వరిత మరియు సమ్మతమైన న్యాయం సులువుగా అందుబాటులో ఉండాలని దేశ వ్యాప్తంగా ఈనెల 08 జాతీయ లోక్ అదాలత్ నిర్వహించ బడుతుంది. జిల్లా న్యాయసేవాధికార సంస్థ గౌరవ చైర్ పర్సన్ గారి ఆదేశాలమేరకు కక్షిదారుల సౌకర్యార్థం ఈ నెల 1వ తేదీ నుంచే లోక్ అదాలత్ బెంచీలను ఆయా న్యాయస్థానాలలోనే ఏర్పాటు చేశామని చెప్పారు.. వివాహ సంబంధ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, భూమి తగాదాలు, డబ్బు తగాదాలు, ప్రమాదాల పరిహారం కేసులు, చిన్న చిన్న క్రిమినల్ కేసులు ఇలా వివిధ రకాల కేసుల పరిష్కారానికి లోక్ అదాలత్ ఒక సుహృద్భావ మార్గం. అని అన్నారు అంతేకాకుండా కోర్టులో కేసువేసే అర్హత కలిగిన సమస్య ఏదైనా కేసు వేయకుండా ప్రిలిటిగేషన్ సెటిల్మెంట్ ద్వారా ఈ లోక్ అదాలత్ లో పరిష్కరించుకోవచ్చు అని తెలిపారు. క్షణిక ఆవేశాలకు పోయి, పగలు, పంతాలు పెంచుకొని కేసుల్లో ఇరికితే, పోలీస్ స్టేషన్లు కోర్టులకు ఎక్కితే నష్టమే తప్ప లాభం ఉం దదని, విలువైన సమయం, మనశాంతి మరియు డబ్బు కోల్పోవాల్సి వస్తుందని అన్నారు. పేదరికం తో ఉన్నటువంటి వారు, న్యాయ సహాయం కావాల్సిన వారు జిల్లా న్యాయసేవాధికార సంస్థను నేరుగా సంప్రదించాలని తెలిపారు. ఈ లోక్ అదాలత్లో వేగంగా కేసులు పరిష్కారం అవటమే కాకుండా ఇతర ప్రయోజనాలు కూడా ఉన్నాయ న్నారు. కక్షిదారులు న్యాయస్థానానికి కట్టిన కోర్టు ఫీజు తిరిగి పొందవచ్చు అని వివరించారు.. లోక్ అదాలత్ లో కేసుల పరిష్కారానికి కక్షిదారులకు న్యాయసమ్మతమైన కక్షిదారుల సమ్మతమైన నిబంధనలతో అవార్డు ఇస్తారన్నారు. దీని మీద అప్పీలుకి వీలులేకపోవటం వల్ల ఇదే చివరి తీర్పు అవుతుందని చెప్పారు. కావున మెదక్ జిల్లా కక్షిదారులు అందరూ కూడా ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఈ జాతీయ లోక్ అదాలత్ ని విజయవంతం చేయాలని, మరియు ప్రజలందరూ ఒక సామరస్య వాతావరణంలో ప్రశాంతంగా జీవించాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కోరుతుంది. అని వివరించారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో పిఆర్టియు అభ్యర్థి గణ విజయం

### -హర్షం వ్యక్తం చేసిన ఉపాధ్యాయులు

తాండూర్ మార్చ్ 4(ప్రజా జ్యోతి :



– రాష్ట్రంలోని నల్గొండ, వరంగల్,ఖమ్మం జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో పిఆర్‌టియు టి ఉపాధ్యాయ సంఘం బలపర్చిన అభ్యర్థి పిఆర్‌టియు నాయకుడు పింగళి శ్రీపాల్ రెడ్డి ఘనవిజయం సాధించడం లో పిఆర్‌టియు పాత్ర ఎంతో కీలకమైం దన్నారు. ఈ సందర్భంగా తాండూరు నియోజకవర్గం స్థాయి లో పిఆర్‌టియు టి ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద సంబరాలు నిర్వహించారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి పటాకులు కాల్చి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ సందర్భంగా పలువురు పీఆర్టియు సంఘ ప్రతి నిధులు మాట్లాడుతూ ఉపాధ్యాయ లోకం గర్వించేలాగా శ్రీపాల్ రెడ్డి విజయం మరపురాని ఘటమన్నారు. ఇట్టి విజయాన్ని శ్రీపాల్ రెడ్డి ఉపాధ్యాయులకు అంకితం ఇవ్వడం సంతోషకరమన్నారు. ఇట్టి వేడుకల లో వికారాబాద్ జిల్లా గౌరవ అధ్యక్షుడు దరిమీది వెంకట్ రామ్ రెడ్డి, రాష్ట్ర పంత పత్రిక సంపాదక వర్గ సభ్యులు బాకారం జైపాల్ రెడ్డి, తాండూరు మండల అధ్యక్షుడు జొన్నల వినోద్ కుమార్,ప్రధాన కార్యదర్శి పి పురుషోత్తం రెడ్డి, పెద్దేముల్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నవీన్ కుమార్, వెంకట్ రెడ్డి, యాలాల మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కృష్ణారెడ్డి,రాములు, బషీరాబాద్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నర్సింహారెడ్డి, రవికుమార్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు రామ్ నర్సింహా రెడ్డి, డి.రవి,ఈ . శ్రీధర్ రెడ్డి, సీనియర్ ఉపాధ్యాయులు రవికాంత్, ఈశ్వర్, ఊరడి లక్ష్మయ్య ,ఆనంద్, జిల్లా బాధ్యులు ఐ. శ్రీనివాస్ ,జే. శ్రీనివాస్, రమేష్, రమేష్ యాదయ్య, రవీందర్, గంగారాం మనోహర్, మధుసూదన్ రెడ్డి, రాజేశ్వర్, విజయ కుమార్, గోప్రా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట గంగమ్మ తల్లి ఆశీస్సులు అందరి పై ఉండాలి

### - మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి

పాపన్నపేట ప్రజాజ్యోతి ( మెదక్ )



పాపన్నపేట మండలం చిత్రియాల్ గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో మంగళవారం నాడు మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే ఎం పద్మాదేవేందర్ రెడ్డి పాల్గొన్నారు. గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు అంద జేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ గంగమ్మ తల్లి ఆశీస్సులతో చిత్రియాల్ గ్రామ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయు రారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే ని ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో ఏడుపాయల మాజీ చైర్మెన్ బాలగౌడ్. మాజీ మార్కెట్ చైర్మెన్ వెంకట్రాం రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు విష్ణువర్ధనరెడ్డి. తాజా మాజీ సర్పంచ్‌లు జగన్ గురుమూర్తి గౌడ్, రాజయ్య లింగారెడ్డి, బద్రి మల్లేశం తాజా మాజీ ఎంపీటీసీ కుబేరుడు, Pacs చైర్మెన్ గుడిశెట్టి మల్లేశం నాయకులు వెంకటేశం, దుర్గయ్య, కిష్టా గౌడ్, సాయిరెడ్డి ఏడుకొండలు, మల్లేష్, నర్సింలు నాయకులు కార్యాకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# లోక్ ఆదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి విశ్రాంత న్యాయమూర్తి సాంబశివరావు

**చేవెళ్ల మార్చి 04(ప్రజా జ్యోతి):**

నిబంధనలు ఉల్లంగించి డ్రంక్ అండ్ డ్రైవ్, డ్రైవింగ్ లైసెన్స్ లేనటువంటి కేసులు నమోదైన వాహనదారులు లోకదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని విశ్రాంత న్యాయమూర్తిసాంబశివరావు కోరారు. సోమవారం నుంచి శనివారం వరకు చేవెళ్ల కోర్టులో లోక్ అదాలత్ నిర్వహించనున్నారు. మొదటిరోజు( 03.03.2025) మద్యం తాగి వాహనాలు నడిపిన 89 మంది కేసులను పరిష్కరించి 2,41,000 జరిమానా విధించారు. డ్రైవింగ్ లైసెన్స్ లేనటువంటి 24 కేసులను పరిష్కరించి 28500 జరిమానా విధించారు. మంగళవారం 04.03. 2025 నాడు మద్యం తాగి వాహనాలు నడిపిన 71 కేసులను పరిష్కరించి రూ. 1,86,500 జరిమానా విధించారు, డ్రైవింగ్ లైసెన్స్ లేనటువంటి 63 కేసులను పరిష్కరించి రూ. 83500 జరిమానా విధించారు. ఈ సందర్భంగా చేవెళ్ల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ శ్రీ ఎస్ వెంకటేశం వాహనదారులు మద్యం తాగి నడపడంతో జరిగే ప్రమాదాలను వివరించారు. ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ, ఏఆర్ఎస్ఐ చందర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# లబ్ధిదారులకు వెంటనే డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ చేయాలి

## – సిపిఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్

**మొయినాబాద్ మార్చ్ 04 (ప్రజా జ్యోతి )**

సిపిఎం పార్టీ మొయినాబాద్ మండల కమిటీ కన్వీనర్ సిహెచ్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలు తెలుసుకోవడం కోసం ఇంటింటికి సిపిఎం కార్యక్రమం అజీజ్ నగర్ లో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్ హాజరైనార అజిత్ నగర్‌లోని బస్తీలు తిరుగుతూ ప్రజా సమస్యలు తెలుసుకోవడం జరిగింది ముఖ్యంగా అజిత్ నగర్ రెవెన్యూ పరిధిలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్ధిదారులకు వెంటనే పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అదేవిధంగా అజీజ్ నగర్ లో దోమల బెడద తీవ్రంగా ఉందని గాంధీ విగ్రహం వద్ద ఉదయం సాయంత్రం ట్రాఫిక్ విపరీతంగా ఉందని రోడ్లు పూర్తిగా ధ్వంసం అయ్యాయని వాటి వల్ల దుమ్ము దూళి అనేకం వస్తున్నాయని ప్రజలు సిపిఎం నాయకుల దృష్టికి తీసుకువచ్చారు వెంటనే మున్సిపల్ అధికారులు స్పందించి దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో మున్సిపల్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహిస్తామని అన్నారు ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్ నియంత్రణ చేయాలని అజిత్ నగర్ గాంధీ విగ్రహం వద్ద ఒక ట్రాఫిక్ కానిస్టేబుల్ ను నియమించాలని ట్రాఫిక్ పోలీసులను కోరారు ధ్వంసమైన రోడ్లకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో సీపీఎం మొయినాబాద్ మండల కన్వీనర్ సిహెచ్ ప్రవీణ్ కుమార్ సిపిఎం చేవెళ్ల డివిజన్ కమిటీ సభ్యులు ఎర్రవల్లి శ్రీనివాస్, అజీజ్ నగర్ ట్రాన్స్పోర్ట్ యూనియన్ అధ్యక్షులు దప్పు మహేందర్. యేసు ఉస్మాన్ రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ నేత దరువు అంజన్నకు మాతృవియోగం పరామర్శించిన పలువురు నేతలు

**కుత్బుల్లాపూర్ మార్చ్ 4(ప్రజా జ్యోతి )**

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తెలంగాణ ఉద్యమ కవి గాయకులు దరువు అంజన్న మాతృమూర్తి మహాశివరాత్రి పర్వదినం రోజు శివైక్యం చెందినారాని, తెలుసుకొని పలువురు రాష్ట్ర నేతలు కళాకారులు కవులు ప్రజాసంఘాల నేతలు స్వచ్ఛంద సంస్థ నాయకులు పలు రాజకీయ పార్టీ నేతలు అంజన్నను పరామర్శించడానికి అతని స్వగృహం ద్వారకా నగర్ గాజుల రామారానికి విచ్చేయడం జరిగింది, ఈ సందర్భంగా పలువురు నేతలు దరువు అంజన్న మాతృమూర్తి లలితమ్మ చేసిన సేవలను కొనియాడారు, అంజన్న తెలంగాణ ఉద్యమంలో విరోచితమైన పాత్ర ఉండడం లోపల తన తల్లి అందించినటువంటి అండదండలు ఎన్నో ఉన్నాయని ఇటువంటి గొప్ప నాయకుడిని మన సమాజానికి అందించిన ఘనత లలితమ్మకి దక్కుతుందని అన్నారు, దరువు అంజన్న వాళ్ళ స్వస్థలం మెదక్ జిల్లా ప్రస్తుత సిద్దిపేట జిల్లా రాయపోలు మండల కేంద్రం, లలితమ్మకు ఆరుగురు ఆడపిల్లలు ఒక్క కొడుకు అంజన్న, గత 24 సంవత్సరాల క్రితం భర్తను కోల్పోయిన లలితమ్మ ఎంతగానో కష్టపడి బట్టలు కుట్టి బీడీలు చేసి ఈ పేద కుటుంబాన్ని సాదుకుంటూ వచ్చింది ఇంత గొప్ప సమాజ సేవకున్ని సమాజానికి అందించినందుకు లలితమ్మకు పేరుపేరునా జోహార్లు అర్పించారు, దరువు అంజన్న అధైర్య పడవద్దు అని నీ వెనుక తెలంగాణ సమాజం యావత్ ఉందని వాళ్ళు భరోసా ఇచ్చారు, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ, పృధ్వీ రాజ్, దరువు ఎల్లయ్య,తెలంగాణ ఉద్యమ కవి గాయకులు వరంగల్ శ్రీనివాస్,నెర్నాల కిశోర్, చక్రాల రఘు, మోహన్ బైరాగి, రాచకొండ రమేష్,బోయిని శ్రీనివాస్, బీసీ సంగం కళాకారుడు, రాజలింగం, వెంకటాచారి, అమూల్య స్టూడియోస్ అధినేత ఎర్రం వేణు, మానుకోట ప్రసాద్, యాకన్న, అంజలి, గాయకుడు రామాచారి, గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సొంటి పున్నారెడ్డి, పుల్లారెడ్డి, చిరుమూర్తి రాజు,కయుమ్ బాయ్, జెస్సి, జిల్లా గణేష్,నాయకులు తెలంగాణ సాయి,ఎర్ర శ్రీనివాస్, మారోజు వీరన్న కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గం నేతలు మోహన్ రెడ్డి శ్రీనివాస్ మహేష్ జోగిపేట శ్రీనివాస్ చింటూ బోయిని శ్రీనివాస్, స్థానిక నాయకులు వాసన, జానకిరామ్, వర్మ కరుణాకర్ రెడ్డి, సురేంద్రబాబు, డాక్టర్ మహేందర్, నాగభూషణం, శేఖర్, భువన్, ప్రసన్న, సునీల్, ఎంఆర్పిఎస్ నేతలు రామచందర్, దప్పు రామస్వామి, నింగి నేల మేము సైతం ఆర్గనైజేషన్ సభ్యులు అరుణ బంగారు, ప్రసన్న, ఇందిరా, ఉష, సంగీత, సమ్మన్న, మధుసూదన్ రెడ్డి, రోహిణి, సతీష్, బీసీ కళామండలి రాష్ట్ర అధ్యక్షులు బీసీ లింగం, దప్పు స్వామి నిరుద్యోగ కళాకారుల సంఘం రాష్ట్ర నాయకులు కిరణ్, అనువోజు వెంకన్న, ప్రవీణ్, పేరాల యాదగిరి, చిరంజీవి, అనుదీప్,స్వప్న, నర్మదా, పాట మహేష్, రాజశ్రీ, పున్న రమేష్, ఎస్ ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు సుల్తానా, కోశాధికారి ఉమర్, ప్రధాన కార్యదర్శి పుట్టరాజు, శశిధర్ రెడ్డి, నాగేందర్, గోపాల్ అన్న, కుత్బుల్లాపూర్ విలేకరులు నర్సింగ్, జుట్టు సాయి, ఎల్లంపల్లి నర్సింహులు, కృష్ణ, సాయిరాజ్, దుర్గా ప్రసాద్, రామస్వామి, భాస్కరాచారి, కూకట్పల్లి ప్రెస్ క్లబ్ సభ్యులు కుత్బుల్లాపూర్ ప్రెస్ క్లబ్ సభ్యులు గజ్వేల్ ప్రెస్ క్లబ్ సభ్యులు పరామర్శించారు.



# జె ఎస్ డబ్ల్యు ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు బ్యాగులు పంపిణీ




**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి )మార్చి 04:**

అలంపూర్ నియోజకవర్గం ఉండవెల్లి మండల పరిధి లోని బొంకూర్ జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల విద్యార్థులకు జె ఎస్ డబ్ల్యూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్కూల్ లో బ్యాగ్ కిట్లు ఎడ్యుకేషన్ ప్రాజెక్ట్ కింద జెఎస్‌డబ్ల్యు ఎనర్జీ హైదరాబాద్ సిఎస్ఆర్ కార్యాచరణ సంకల్ప్ ఎన్జీఓ ద్వార జరిగింది. ఈ కార్యక్రమంలో జెఎస్ డబ్ల్యూ ఎంప్లాయిస్, సిహెచ్ సంతోష్, హరికృష్ణ, గోపాలకృష్ణ, రాజేశ్వరి, పోలిన, ఉపేంద్ర, మరియు స్కూల్ హెడ్మాస్టర్, మద్దిలేటి, పుష్పావతి, స్కూల్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు జిల్లా కేంద్రంలో విద్యుత్ అంతరాయం

## -ఏఈ. మాన్య నాయక్

**నాగర్ కర్నూల్,మార్చి 04 ప్రజా జ్యోతి**

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో నేడు (బుధవారం) మ:2:00 గంటల నుండి సా: 6:00 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏఈ.మాన్య నాయక్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నాగర్కర్నూల్ జిల్లా కేంద్రంలోని శ్రీపురం రోడ్డులో గల హనుమాన్ దేవాలయం నుండి రూబీ గార్డెన్ చివరి వరకు రోడ్డుకు ఇరువైపులా మరమ్మత్తులు చేస్తున్నందున విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని, ప్రజలు ప్రత్యూత్ శాఖ అధికారులకు సహకరించ వలసింది గా ఆయన కోరారు.

# టపాసులు కాల్చి.. మిఠాయిలు పంచి..

## -గెలుపు సంబరాలు జరిపిన బిజెపి శ్రేణులు



**అందోలు, మార్చ్ 04 (ప్రజాజ్యోతి):**

రాష్ట్రంలో ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి బలపరిచిన అభ్యర్థి మల్క కొమురయ్య గెలుపొందడంతో జోగిపేట పట్టణంలో హనుమాన్ చౌరస్తా వద్ద మంగళవారం బిజెపి శ్రేణులు టపాసులు కాల్చి మిఠాయిలు పంచి గెలుపు సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేసిన మల్కా కొమురయ్య గెలుపొందడంతో సంబరాలు నిర్వహించినట్లు తెలిపారు. కరీంనగర్ నిజామాబాద్ ఆదిలాబాద్ మెదక్ టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేసిన మల్కా కొమురయ్యను టీచర్లు తమ మొదటి ప్రాధాన్య ఓటును వినియో గించి భారీ మెజారిటీతో గెలిపించినందుకు ప్రత్యేక ధన్య వాదాలు తెలిపారు. పట్ట భద్రుల ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపులో అంజి రెడ్డి ముందంజలో ఉన్నారని, పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానం కూడా బిజెపి ఖాతాలో చేరుతుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రజా సమస్యల పట్ల పోరాటం చేసే బిజెపి పార్టీకి తెలంగాణలో మంచి భవిష్యత్తు ఉందని రానున్న రోజుల్లో అధికారం బిజెపి పార్టీ దేనిని అన్నారు. పార్టీ నిర్ణయించిన అభ్యర్థుల గెలుపుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు గోపన్ పల్లి శివశంకర్ నాయకులు ప్రభాత్, గాజుల అనిల్, భూమయ్య, జగన్నాథం, సుమన్, మానయ్య, పాపయ్య, రాములు, రవీందర్, రవి నాయక్, రమేష్, రాజు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యత

**హైదరాబాద్ క్రైమ్ అడిషనల్ సీపీ శిఖా గోయల్ ఐపీఎస్**




హైదరాబాద్, ఫిబ్రవరి 03 (ప్రజా జ్యోతి) :

తెలంగాణలో మహిళల భద్రతకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని హైదరాబాద్ క్రైమ్ అడిషనల్ సీపీ శిఖా గోయల్ ఐపీఎస్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం నెక్లెస్ రోడ్ లో యెల్లో రిబ్బన్ రన్ యొక్క రెండవ ఎడిషన్‌ను ప్రారంభించారు. ఎండో మెట్రియోసిస్ పై అవగాహనను పెంపొందించడానికి ఏర్పాటు చేసిన రన్‌లో 1500 మందికి పైగా పాల్గొన్నవారిని ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ మహిళలు తమను ప్రభావితం చేసే సమస్యలను తెలుసుకొని వాటి పై స్వరం పెంచాలన్నారు. ఈ సందర్భం గా కార్యక్రమ నిర్వాహకులను, ఎండో మెట్రియోసిస్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా డాక్టర్ విమీ బింద్రాను అభినందించారు. బాలికలకు, మహిళలకు ఎండోమెట్రియోసిస్ పరిజ్ఞానంపై సాధికారత కల్పించే ఆరోగ్యకరమైన కార్యక్రమంలో పాల్గొనడం సంతోషాన్ని కలిగించి ందని అపోలో గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ జాయింట్ ఎండీ డాక్టర్ సంగీత రెడ్డి పేర్కొన్నారు. ఎల్లో రిబ్బన్ 10కె, 5 కె, 3K పరుగు లో పాల్గొన్న విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను, సర్టిఫికెట్లను డాక్టర్ విమీ బింద్రా ప్రధానం చేశారు.

## మోమిన్ పేట్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సుభాష్ జన్మదిన వేడుకలు



మోమిన్ పేట. మార్చి 4. (ప్రజాజ్యోతి):

యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుభాష్ ఇలాంటి జన్మదినాలను నిండు నూరేళ్ళు జరుపుకోవాలని మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మోమిన్ పేట మండల కేంద్రంలోని సుభాష్ నివాసంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి కేక్ కట్ చేసి శాలువతో సన్మానించి పూలమాలలు వేసి అంగరంగ వైభోగంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ పుట్టినరోజు వేడుకలను ప్రతి సంవత్సరం ఇలాగే చేసుకోవాలని, ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో తులతూగాలని అన్నారు. జన్మదిన వేడుకలను ప్రతి సంవత్సరము చేసుకుంటే ఆ ఆనందమే వేరని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సిరాజుద్దీన్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు క్రిష్ణ, జనార్ధన్, బాబు, మార్కెట్ కమిటీ సభ్యులు వెంకటేశం పార్టీ యువ నాయకులు, పలు గ్రామాల అధ్యక్ష, కార్యదర్శులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# 'ఉమెన్ ఆఫ్ ది ఇయర్-25'కి ప్రొఫెసర్ సూర్యా ధనంజయ్ ఎంపిక

**- తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డా.రాజ్ నారాయణ ముదిరాజ్ వెల్లడి**

ముషీరాబాద్, మార్చి 04 (ప్రజా జ్యోతి) :

అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ప్రముఖ సాహిత్యవేత్త, సీనియర్ ప్రొ.వీరనారి చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ సూర్యా ధనంజయ్ ను ఈ ఏడాది రాష్ట్రం నుంచి ఒక్కరికే ఇచ్చే అవార్డు 'ఉమెన్ ఆఫ్ ది ఇయర్-2025'ఉత్తమ మహిళా పురస్కారానికి ఎంపిక చేసినట్లు తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ అధ్యక్షులు డా.రాజ్ నారాయణ ముదిరాజ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా హైకోర్టు మాజీ న్యాయమూర్తి అడ్మిస్ట్రేషన్ ట్రిబ్యునల్ కోర్టు చైర్మన్ జస్టిస్ వామన్ రావు దేశ్వాండే, అమెరికా దేశ చికాగో స్టేట్, అమీర్ గ్లోబల్ పీస్ ఫౌండేషన్ చైర్మన్ ఫరూక్ అలీ ఖాన్, హైకోర్టు ప్రముఖ న్యాయవాది, ఇట్టా ఉదయశ్రీ తదితరులు పాల్గొని ఈనెల 7వ తేదీన యూనివర్సిటీలో ఈ అవార్డును ప్రదానం చేస్తారని తెలిపారు. ప్రొ.సూర్యా ధనంజయ్ ప్రముఖ విద్యావేత్త, ఓయూలో తెలుగు శాఖ అధిపతిగా, ఉమెన్ స్టడీస్ డైరెక్టర్ గా మరెన్నో పదవులను అలంకరించడమే కాకుండా బాధ్యతగా నిర్వర్తించారు. వీరనారి చాకలి అయిలమ్మ మహిళ విశ్వవిద్యాలయానికి తొలి వైస్ ఛాన్సలర్‌గా చరిత్ర సృష్టించారు. ఆమె ప్రముఖ సృజనాత్మక రచయిత్రి కూడా, విద్యా, సాహిత్య రంగాలలో ఆమె సాధించిన నైపుణ్యం ఎందరికో స్ఫూర్తిదాయకం. ఓయూలో తెలుగు శాఖలో ప్రొఫెసర్ గా నియమితులైన మొదటి గిరిజన మహిళ, ఈ స్థాయికి ఎదిగిన మొదటి మహిళా గిరిజన విద్యావేత్తగా ఆమె ఉన్నత విద్యా బోధన, తెలుగు సాహిత్యంలో పరిశోధనలో దాదాపు 26 సం.ల అనుభవం ఉంది. ఓయూలో తెలుగు శాఖలో ఎంఏ, ఎంఫిల్, పిహెచ్డి పట్టా పొందారు. 1999లో ఓయూలో తెలుగు శాఖలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా నియమి తులయ్యారు. ఆ తర్వాత



వెనుకకు తిరిగి చూడకుండా అంచెలంచెలు గా ఎదిగిన విదుషీమణి. బోధనలతో పాటు ఆమె యూసిజి నిధులతో పరిశోధన ప్రాజెక్టులు చేశారు. జాతీయ, అంతర్జాతీయ సెమినార్లలో పాల్గొన్నారు. నూరు కంటే ఎక్కువ వ్యాసాలను ప్రచురించారు. అనేక జాతీయ, అంతర్జాతీయ సదస్సులు, శిబిరాల ను నిర్వహించారు. ఆమె సొంతంగా తొమ్మిది పుస్తకాలు రాశారు. పదకొండు పుస్తకాలను సంపాదకత్వం వహించారు. ఆమె పరి శోధకులకు మార్గ నిర్దేశం చేస్తున్నారు. ఆమె పర్యవేక్షణలో 22 మంది పీహెచ్డీ డిగ్రీలు పొందారు. మూడు పోస్ట్ డాక్టోరల్ ప్రాజెక్టులు పూర్తయ్యాయి. దాదాపు 25 అవార్డులు అందుకున్నారు. ఆమె అమెరికన్ ఫోక్లోర్ సొసైటీ లో సభ్యులుగా ప్రశంసలు అందుకున్నారు. వారికీ ఈ పురస్కారం ఇవ్వడం మాకు చాలా సంతోషంగా ఉందని రాజ్ నారాయణ ముదిరాజ్ అన్నారు.

# కొండపోచమ్మ సన్నిధిలో హర్యానా గవర్నర్




**- అమ్మవారికి బండారు ప్రత్యేక పూజలు**
**- హిందు ధర్మం అందరూ బాధ్యత**
**- వైద్య, విద్య దేశ భవిష్యత్తు ఆలయాల అభివృద్ధికి కృషి**
**- హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ వెల్లడి**

జగదేవపూర్: మార్చి 04(ప్రజాజ్యోతి)

దేశ భవిష్యత్తు విద్య, వైద్య రంగంపైనే ఆధారపడి ఉందని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. మంగళవారం జగదేవపూర్ మండలంలోని తిగుల్ నర్సాపూర్ సమీపంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ కొండపోచమ్మ అమ్మవారిని మెదక్ ఎంపీ మాదవనేని రఘునందన్ రావు తో కలిసి గవర్నర్ దత్తాత్రేయ, వారి కుటుంబ సభ్యులు అమ్మవారిని దర్శించుకున్నారు. గవర్నర్ దత్తాత్రేయకు,ఎంపీ రఘునందన్ రావు కు ఆలయ నిర్వాహకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం గవర్నర్ దత్తాత్రేయ కు ఇష్టమైన స్వీట్ 65కేజీల జిలేబీ తో తులాభారం నిర్వహించారు. అనంతరం కురుమ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కురుమ సంఘం ఆధ్వర్యంలో దత్తాత్రేయ ను గొంగడి తో సత్కరించారు. కొండపోచమ్మ ఆలయం వద్ద ఫంక్షన్ హాల్ నిర్మాణానికి నిధులు కేటాయించాలని తాజా మాజీ సర్పంచ్ రజీత రమేష్ ఎంపీకి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో గవర్నర్ దత్తాత్రేయ మాట్లాడుతూ. అతి పూరతమైన ఆలయాలు కొమురవెల్లి, కొండపోచమ్మ దేవాలయాలని అన్నారు.తన చిన్నతనం నుండే తమ ఇష్ట దైవాలు కొమురవెల్లి, కొండపోచమ్మ దేవాలయాలను నేటికీ దర్శించుకుంటున్నట్లు చెప్పారు. కొండపోచమ్మ అమ్మవారి ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని పేర్కొన్నారు. కొండపోచమ్మ వద్ద ఫంక్షన్ హాల్ నిర్మాణానికి కృషి ఎంపీ రఘునందన్ రావు కొండపోచమ్మ ఆలయం వద్ద ఫంక్షన్ హాల్ నిర్మాణానికి తన నిధుల నుండి లేదా టీటీడీ నుండి నిధులను కేటాయిస్తానని ఎంపీ రఘునందన్ రావు అన్నారు. ప్రధానమంత్రి సహకారంతో కురుమ సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ప్రతి మనిషి తన మూలాలు మరువద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు శంకర్,కప్పర ప్రసాద్ రావు, బీజేపీ మండల అధ్యక్షుడు అయిలయ్య యాదవ్, గుర్రం శ్రీధర్, బుద్ద మహేందర్, బాల్ రాజు, రాములు, ఎల్లు రాంరెడ్డి, సింగం సత్తయ్య,లంబ నాగరాజు, కేఆర్ పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు బింగి స్వామి తదితరులు ఉన్నారు.



# హుస్నాబాద్ నియోజకవర్గం ప్రజా సమస్యలపై ప్రత్యేక ఫోకస్





- 7 మండలాల్లో వ్యక్తిగత సమస్యలు, గ్రామాల సమస్యలపై తక్షణ పరిష్కారానికి చొరవ
- సమస్యల పరిష్కారానికి క్యాంప్ ఆఫీస్ వేదికగా వినతుల స్వీకరణ
- ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్ళండి
- సంక్షేమ పథకాలు అందని వారి వివరాలు సేకరించండి
- మండలాల వారికి ఏర్పాటు చేసిన ప్రత్యేక గ్రీవెన్స్ లో మంత్రి పొన్నం ప్రభాకర్

**హుస్నాబాద్, మార్చి 04 (ప్రజా జ్యోతి)**

హుస్నాబాద్ నియోజకవర్గానికి శాసన సభ్యుడిగా గెలిచిన తరువాత మంత్రి పొన్నం ప్రభాకర్ తనదైన మార్కు చూపుతున్నారు. ఇప్పటికే ప్రతి మండలంలో అభివృద్ధి వేగంగా పరుగులు పెడుతుండగా అభివృద్ధి తో పాటు ప్రజా సమస్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక దృష్టి సారించారు. ఒక రోజు మొత్తం మండలాల వారీగా ప్రత్యేక సమయాన్ని కేటాయించి వారికి ఉన్న వ్యక్తిగత సమస్యలు ఆయా గ్రామాలు, మండలాల వారీగా ఉన్న సమస్యలపై హుస్నాబాద్ క్యాంప్ కార్యాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ వినతులు స్వీకరించారు. అక్కడే పలు అంశాలతో అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారం చేశారు. మరిన్ని సమస్యల పై పరిష్కారానికి మార్గాలు చూపుతూ తానున్నంటూ భరోసానిచ్చారు. ప్రధానంగా సమస్యల్లో తమకు ఉపాధి అవకాశాలు కల్పించాలని చదువుకున్న యువకులు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. విద్య , వైద్యం, ఉపాధి కల్పన, సాగునీరు అందించడమే తమ ప్రథమ కర్తవ్యంగా ముందుకు పోతున్న మంత్రి పొన్నం ప్రభాకర్ నియోజకవర్గంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపర్చడానికి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మెగా జాబ్ మేళాను ఏర్పాటు చేశారు. ఇప్పటికే గతంలో ఏర్పాటు చేసిన జాబ్ మేళా ద్వారా 5 వేల మంది నిరుద్యోగ యువత కు ఉపాధి కల్పించారు. దాంతో పాటు వ్యక్తిగత సమస్యల పరిష్కారానికి వెంటనే చొరవ చూపారు. వేసవి కాలం ప్రారంభమైందని గ్రామాల్లో తాగునీటి సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అటు అధికారులకు ఇటు గ్రామశాఖ అధ్యక్షులకు సూచించారు. గ్రామాల్లో ఉన్న పార్టీ ముఖ్య నేతలకు పలు అంశాల పై సూచించారు. గ్రామాల్లో ఏ సమస్య అన్న తమ దృష్టికి తీసుకురావాలని తమ కార్యాలయంలో నిరంతరం సిబ్బంది పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. గ్రామాల్లో ఇప్పటికే పెద్ద ఎత్తున రోడ్ల నిర్మాణం జరుగుతుందని సూచించారు. యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నామని, గౌరవెల్లి గండిపల్లి ప్రాజెక్టు కాలువల భూసేకరణ వేగంగా జరుగుతుందని త్వరలోనే ఈ ప్రాజెక్టుల ద్వారా సాగునీరు అందిస్తామన్నారు. నియోజక వర్గంలో పారిశ్రామిక కారిడార్ ఏర్పాటుచేసి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తామని వెల్లడించారు. ఇంకా గ్రామాల్లో రోడ్లు అవసరం ఉన్నాయా అని ఆరా తీశారు. పలు గ్రామాల్లో నూతన గ్రామ పంచాయతీభవనాలు, కమ్యూనిటీ హాల్‌లు, పలు అభివృద్ధి కార్యక్రమాల కు సంబంధించిన అంశాలను మంత్రి వద్దకు తీసు కొచ్చారు. గ్రామాల్లో పాత కొత్త నేతలు సమన్వయం చేసుకొని పని చేయాలని పార్టీ కోసం కష్టపడి పని చేసిన ప్రతి ఒక్కరికీ మంచి అవకాశాలు వస్తాయని సూచించారు. గ్రామాల్లో ప్రజల చేత నేతలు మంచి పేరు తెచ్చు కోవాలని, గ్రామాల్లో పార్టీ మరింత బలోపేతం దిశగా తీసుకోవాలని ఆదేశించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేయడమే లక్ష్యంగా అన్ని మండల అధ్యక్షులు గ్రామ శాఖ అధ్యక్షులు అనుబంధ సంఘాల నేతలు పని చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేస్తుందని సంక్షేమ పథకాల పై గ్రామాల్లో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. మహిళలకు ఆర్టీసీ లో ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ , 500 కి గ్యాస్,సన్న వడ్ల కు 500 రూపాయల బోనస్ అమలు చేస్తున్నామని గ్రామాల్లో ఇవి రాని వారు వెంటనే అధికారుల వద్ద పిర్యాదు చేయాలని సూచించారు. ఇందుకు పార్టీ నేతలు వారికి అండగా ఉండాలన్నారు. రైతులకు 2 లక్షల రుణమాఫీ పూర్తి చేశామని ఇంకా ఎవరికైనా రెండు లక్షల లోపు రుణమాఫీ పూర్తి కాకపోతే వెంటనే వ్యవసాయ అధికారులను కలిసి వివరాలు ఇవ్వాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక జరుగుతుందని ఇల్లు లేని వారికే మొదటి ప్రాధాన్యత కల్పిస్తున్నామని పేర్కొన్నారు. గత ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని ఇప్పుడు అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు అందిస్తున్నామని ఎన్నికల కోడ్ అయిపోయిన తరవాత కొత్త రేషన్ కార్డులు వస్తాయని పేర్కొన్నారు. ఇప్పటికే భూమి లేని ఉపాధి కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులు విడుదల అయ్యాయని ఎవరికైనా భూమిలేని ఉపాధి కూలీలకు డబ్బులు జమ కాకపోతే తెలిపాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం తమ నాయకుడు రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం ఎవరెంతో వారికంత న్యాయం చేయడానికి కుల గణన చేశామని ఈనెల 6 న జరిగే కేబినెట్ లో 42 శాతం రిజర్వేషన్ ల చట్టబద్ధతపై కేబినెట్ ఆమోదించుకుంటుందని తెలిపారు.

## భాజపా గెలుపు భవిష్యత్ ఎన్నికలకు మలుపు జిల్లా మాజీ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్

**మెదక్ ప్రతినిధి (ప్రజాజ్యోతి )**



భారతీయ జనతా పార్టీ ఉపాధ్యాయ ఎన్నికల గెలుపు భవిష్యత్‌లో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలకు మలుపుగా మారుతుందని జిల్లా మాజీ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ స్పష్టం చేశారు.అదిలాబాద్-నిజామాబాద్-మెదక్-కరీంనగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి మల్క కొమురయ్య ఘనవిజయం సాధించిన సందర్భంగా మంగళవారం నాడు మెదక్ పట్టణ అధ్యక్షులు నాయిని ప్రసాద్ ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి స్వీట్ లు పంపిణి చేసి విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్బంగా బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ నర్సాపూర్ బస్టాండ్ వద్ద బాణసంచా కాల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీజేపీ నేతలు మాట్లాడుతూ కొమురయ్య గెలుపు పార్టీకి కొత్త ఉత్సాహాన్ని తీసుకువచ్చిందని, రాష్ట్ర వ్యాప్తంగా బీజేపీ పట్ల ప్రజల్లో విశ్వాసం పెరుగుతోందని తెలిపారు. తెలంగాణలో బీజేపీ బలపడే దిశగా ఈ విజయం కీలకమైనదని అయన అభిప్రాయపడ్డారు. బీజేపీ శ్రేణులకు ఈ విజయం తమ పార్టీ బలోపేతానికి మద్దతుగా నిలిచిందని, రాష్ట్రంలో బీజేపీ మరింత శక్తివంతంగా ఎదుగుతుందని ధీమా వ్యక్తం చేశారు. అభ్యర్థి మల్క కొమురయ్య ఘనవిజయం సాధించిన సందర్భంగా మెదక్ పట్టణంలో తపస్ జిల్లా మరియు పట్టణ నాయకులను మాజీ జిల్లా అధ్యక్షులు సన్మానించారు. గడ్డం కాశినాథ్, ఎమ్మెల్ ఎన్ రెడ్డి, సతీష్ పటేల్, తదితరులు ఉన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో పోటీ పడాలి



**జగదేవపూర్ మార్చి 04 (ప్రజాజ్యోతి)**

మహిళలు అన్ని రంగాల్లో పోటీ పడాలని హాస్ సంస్థ డైరెక్టర్ మంథని ఆంటోని అన్నారు. మహిళ దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం జగదేవపూర్ మండలం నిర్మల్ నగర్ గ్రామంలో మహిళ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో పోటీ పడాలని కోరారు. మహిళల మార్పుతో సాధించలేనిది ఏది ఉండదన్నారు. ఆరోగ్యమే మహ భాగ్యంగా సేంద్రీయ పంటలను సాగు చేసుకోవాలని సూచించారు. రసాయన ఎరువులతో కూరగాయలు తినడం వల్ల లేనిపోని వ్యాధులు రావడం జరుగుతుందన్నారు. ఇంటి అవరణలో పేరటి తోటలను పెంచుకోవాలని సూచించారు. అలాగే పూర్తిగా ప్లాస్టిక్ వస్తువులను వాడకుండా మట్టి కుండాలను అలవాటు చేసుకోవాలని కోరారు. ప్లాస్టిక్ వస్తువులు వాడడం వల్ల క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందని వివరించారు. మహిళల సాధికారత కోసం సంస్థ పని చేస్తుందని, రాష్ట్రంలో 250 మహిళ గ్రూపులు ఉన్నాయని తెలిపారు. కుట్టు మిషన్ పూర్తి చేసిన మహిళలకు సర్టిఫికేట్ లు అందజేశారు. మహిళలు కోలాటం, పాడిన పాటలు అందరిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో సంస్థ కో ఆర్డినేటర్ కల్పన, సిబ్బంది ఫాతిమా, కిష్టయ్య, శాంతి, శ్రీహరి మహిళలు పాల్గొన్నారు.

## వినియోగదారుల హక్కులపై అవగాహన సదస్సు



**అందోలు, మార్చి04 (ప్రజాజ్యోతి):**

మండలంలోని కన్సాన్ పల్లిలో స్థానిక శివాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సైఫాబాద్ కమ్యూనిటీ సైన్స్ కళాశాల విద్యార్థులు వినియోగదారుల హక్కులపై అవగాహన సదస్సును నిర్వహించారు. గ్రామీణ అవగాహన పనితన అనుభవ కార్యక్రమం (ఆర్‌ఎడబ్ల్యూఇపి)లో భాగంగా గ్రామంలోని శివాలయం వద్ద మంగళవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, యువకులు, చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సైఫాబాద్ కమ్యూనిటీ సైన్స్ కళాశాల విద్యార్థులు చార్టులు వినియోగించి వినియోగదారుల హక్కుల గురించి వివరిస్తుండగా గ్రామస్తులు ఆసక్తిగా తిలకించారు. గ్రామస్తులు అడిగిన సందేహాలుకు సైఫాబాద్ కమ్యూనిటీ సైన్స్ కళాశాల విద్యార్థులు చార్టులు ఉపయోగించి హక్కులు, బాధ్యతలు గురించి తగిన సూచనలు చేస్తూ చక్కగా వివరించారు. భారీగా తరలివచ్చిన జనంతో కార్యక్రమం విజయ వంతమైంది.

## ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఆల్ ది బెస్ట్

-ఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్



రాయపోల్ మార్చి 4 ప్రజా జ్యోతి

ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు బుధవారం నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో పరీక్షలు వ్రాసే ఇంటర్మీడియట్ విద్యార్థిని, విద్యార్థు లకు ఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురా లు, సామాజిక ప్రజా సేవకురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్ ఆల్ ది బెస్ట్ తెలియజేశారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ ఇంటర్మీ డియట్ పరీక్షలు రాసే విద్యార్థిని, విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని మీరు సంవత్సరం మొత్తం కష్టపడి చదివిన సబ్జెక్టులు ఇష్టంతో పరీక్షలలో రాసి అందరు మంచి ఉత్తీర్ణత సాధించాలని కోరుకుంటున్నానని పేర్కొన్నారు.అలాగే ఇంటర్మీడియట్ మీ బంగారు భవిష్యత్తుకి ఇది పునాది లాంటిదని పరీక్షలు బాగా రాసి మీ తల్లిదండ్రులకు, గ్రామానికి మీరు చదివిన కళాశాలకు మంచి పేరు తెచ్చి వారి కలలను నిజం చేయాలని ఆకాంక్షించారు.

## పాతూర్ ఎల్లమ్మ, మల్లన్నకు పెద్దపట్నం

- పూజారి భూకలభాగవ్వ



మర్యాక్ మార్చి 04(ప్రజాజ్యోతి )

మర్యాక్ మండలం పాతూరు గ్రామంలో మంగళవారం గుట్టపై పూజారి భూకల భాగవ్వ ఆధ్వర్యంలో ఎల్లమ్మ మల్లన్న పండుగ ఘనంగా నిర్వహించారు. ఉదయం అమ్మవారికి స్వామివారికి కళ్యాణములు ప్రత్యేక పూజలు నిర్వహించి మధ్యాహ్నం పెద్ద పట్నం వేయడం జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఎల్లమ్మ తల్లికి అలాగే మల్లన్న స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు మొక్కుకున్నారు. భూకల భాగవ్వ అందరూ బాగుండాలని పాడి పంటలు పండి ప్రజలు చల్లంగా ఉండాలని పండుగలు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గణచారి మీసాల శ్రీకాంత్ చామంతా స్వామి ఆయా గ్రామాల భక్తులు తదితరులు అమ్మవారి సేవలో పాల్గొన్నారు.

## బర్డ్ ఫ్లూ వ్యాధితో భయం లేదు జిల్లా పశు వైద్య,పశు సంవర్ధక శాఖ అధికారి ఎస్ వెంకటయ్య

మెదక్ (ప్రజాజ్యోతి) 04



బర్డ్ ఫ్లూ వ్యాధి గురించి భయం లేదు. జిల్లా పశు వైద్య మరియు పశు సంవర్ధక శాఖ అధికారి మెదక్ జిల్లా ఎస్ వెంకటయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు బర్డ్ ఫ్లూ అనే వ్యాధి ఎవియాన్ ఇన్ఫుఎంజ అను వైరస్ ద్వారా వ్యాప్తి చెందుతుంది. ఇది వలస పక్షుల ద్వారా పకులకు మాత్రమే కాకుండా జంతువులకు మనుషులకు సోకుతుంది. ఇ వ్యాధి HSNI పక్షులలో షోకి ప్రాణాంతక వ్యాధి. ఇది పశులలో సోకిన పది రోజుల పాటు లాలజలములో, విసర్జక వ్యర్ధములలో వైరస్ రూపంలో ఉంటుంది. ఇ వ్యాధి సోకిన కోళ్లలో తీవ్రమైన శ్వాసకోశ ఇబ్బందులు, శ్వాస ఆడకపోవడం, జ్వరం, దగ్గు,కండరాల నొప్పులు మరియు విరేచనాలు వంటి లక్షణాలతో మరణిస్తాయి. ఇ వైరస్ గాలి ద్వారా వ్యాప్తి చెందుతుంది. ఇ వ్యాధి. మనుషులకు సులభంగా వ్యాపించదు. వ్యాధి సోకిన కోళ్లత సన్నిహితంగా ఉన్న ఎడల వ్యాధి బారిన పడతారు. ఇ వ్యాధి సోకిన కోళ్ళ యొక్క పచ్చి గుడ్డును కాని చికెన్ కాని తీసుకోవడం వలన వ్యాధి సోక ప్రమాదం ఉంది. కావున గుడ్డును మరియు చికెన్ ను 75 డీగ్రీల సెంటీగ్రేడ్ పైన ఉష్ణోగ్రత వద్ద ఉడికించడం వలన వైరస్ చనిపోతుంది కావున అట్టి ఉష్ణోగ్రత వద్ద ఉడికించి నిరభ్యంతరంగా తినవచ్చు. ఈ మధ్య కాలంలో జిల్లాలో కొల్చారం మండలం నాయిని జలాలపురం గ్రామంలో మరియు టేక్మల్ మండల ఏల్లుపేట్ గ్రామంలో 3 రోజుల నుండి దాణా మరియు నీళ్ల అందిచాకపోవడం మూలాన తీవ్రమైన దాణా కొరత వలన కోళ్లలో రోగ నిరోదక శక్తి తగ్గటం వలన కొక్కర రోగం మరియు కాక్సిడియోసిస్ వలన మృతి చెందినివని ప్రాదమికంగా నిర్ధారించడం జరిగినది. అట్టి కోళ్ళ రక్త నమూనాలను ల్యాబ్ కు పంపించడం జరిగినది. కోళ్లతో సన్నిహితంగా ఉండి పౌల్ట్రీ రైదులు చేతులకు గ్లాసులు మాస్కులు లేకుండా జబ్బు చేసిన కొల్లను గాని చనిపోయిన కోళ్లను గాని తాకరాదు. 20 నుండి 30 సేకన్లు పాటు చేతులను సబ్బుతో గాని సానిటైజర్ తో గానీ శుభ్రపరచుకోవాలి. షెడ్ చుట్టూ సున్నము బ్లీచింగ్ పౌడర్ చల్లాలి. షెడ్ లోపల సానిటైజర్ ఉపయోగించాలి. హఠత్తుగా కోళ్ళు మరణాలు సంభవించినచో జనవాస ప్రాంతా లలో గాని బహిరంగ ప్రాంతాల లో సడవేయరాడు. 6 పీట్ ల గొయ్యి తీసి సున్నము బ్లీచింగ్ పౌడర్ చల్లి పాతిపెట్టాలి లేదా కాల్చివేయాలి. పెడ్ లోపలకి కొత్త వ్యక్తులను మరియు దాణా, గుడ్లను రవాణా చేసే వాహనన్ని అనుమతించరాదు .షెడ్ లోపల ప్రదేశంను సోడియం హైపోక్లోరైడ్ లేదా పార్మాలిన్ ద్రావణంతో శుభ్రపరచు కోవాలి. గుడ్డును మరియు చికెన్‌ను 70 డిగ్రీల సెంటీగ్రేడ్ సైన ఉష్ణోగ్రత వద్ద ఉడికించి నిరభ్యంతరంగా తినవచ్చు. అని తెలిపారు.

## సమర్ధవంతంగా సమ్మర్ యాక్షన్ ప్లాన్ ను నిర్వహించేలా చర్యలు

- జిల్లాలో విద్యుత్తు సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా పక్కా ప్రణాళిక

- జిల్లా అధికారులతో సమీక్షించిన విద్యుత్తు శాఖ చీఫ్ ఇంజనీర్ బాలస్వామి



మెదక్ (ప్రజాజ్యోతి )మార్చి 04

సమ్మర్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా మెదక్ జిల్లా వ్యాప్తంగా విద్యుత్తు వినియోగదారులకు ప్రస్తుత వేసవి కాలంలో రెప్పపాటు కూడా విద్యుత్తు సరఫరాలో అంతరాయం కలగకుండా... నాణ్యమైన విద్యుత్తును నిరంతరంగా సరఫరా చేసేందుకు పక్కా ప్రణాళికతో ముందుకెళ్తున్నట్లు అందుకు అధికారుల బృందం ముందస్తుగానే ప్రణాళిక సిద్ధం చేసిందని విద్యుత్తు శాఖ మెదక్ రూరల్ జోన్ చీఫ్ ఇంజనీర్ యు.బాలస్వామి అన్నారు. మంగళవారం మెదక్ జిల్లా విద్యుత్తు సర్కిల్ (ఎస్ఈ) కార్యాలయంలో జిల్లా విద్యుత్తు శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ (ఎస్ఈ) శంకర్ ఆధ్వర్యంలో జిల్లాలోని డీఈలు, ఏడీఈలు, ఏఈలతో సమ్మర్ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా చీఫ్ ఇంజనీర్ బాలస్వామి ప్రత్యేకంగా సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చీఫ్ ఇంజనీర్ బాలస్వామి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వేసవి కాలంలో విద్యుత్తు సరఫరాకు ఎలాంటి అంతరాయం లేకుండా...రెప్పపాటు కూడా విద్యుత్తు సరఫరాలో ఇబ్బంది తలెత్తకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని అందుకు అధికారులు, సిబ్బంది పకడ్బందీగా పక్కా ప్రణాళిక రూపొందించారని తెలిపారు. సమ్మర్ యాక్షన్ ప్లాన్ కు సంబంధించి మెదక్ జిల్లా వ్యాప్తంగా జిల్లా స్థాయి అధికారుల నుంచి మొదలుకొని గ్రామంలోని ప్రతి ఒక్క సిబ్బందికి ఇప్పటికే అన్ని రకాల ఆదేశాలు జారీ చేయగా అందుకు అనుగుణంగా వారు సైతం ప్రణాళిక బద్దంగా వారి విధులను నిర్వహించనున్నట్లు స్పష్టం చేశారు. దీంతో పాటు ప్రస్తుత వేసవి కాలంలో జిల్లాలోని విద్యుత్తు వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్తును నిరంతరంగా సరఫరా చేసేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు. దీనికై ఇప్పటికే రూ.2 కోట్ల వ్యయంతో పాతూరు విద్యుత్తు సబ్‌స్టేషన్‌లో కొత్తగా 5 ఎంవీఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌ను (పీటీఆర్), ర్యాలమడుగు విద్యుత్తు సబ్‌స్టేషన్‌లో 3.5 ఎంవీఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్ల (పీటీఆర్)లను ప్రారంభించడం జరిగిందని బాలస్వామి వివరించారు. దీంతో ఆయా ప్రాంతాల్లో ఇప్పటి వరకు ఉన్న కొద్దిపాటి విద్యుత్తు సమస్యలు సైతం తీరుతాయని తెలిపారు. మెదక్ జిల్లాలోని మరికొన్ని సబ్‌స్టేషన్లలో గతంలో విద్యుత్తు వినియోగాన్ని... ప్రస్తుత వేసవి కాలంలో విద్యుత్తు వినియోగాన్ని అంచనా వేసినట్లు.. అందుకు అవసరమైతే సబ్‌స్టేషన్లలో సరిపడా విద్యుత్తు అందించే పవర్ ట్రాన్స్‌ఫార్మర్లను (పీటీఆర్)లను ఏర్పాటు చేసేందుకు కూడా అవసరమైన చర్యలు తీసుకుంటామని చీఫ్ ఇంజనీర్ బాలస్వామి పేర్కొన్నారు. ప్రస్తుతం జిల్లాలోని అన్ని సబ్‌స్టేషన్ల ద్వారా పూర్తి స్థాయిలో విద్యుత్తు అందించేందుకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. ఈ విషయంలో జిల్లా స్థాయి నుంచి గ్రామస్థాయి అధికారులు, సిబ్బంది సమ్మర్ యాక్షన్ ప్లాన్‌లో సంసిద్ధంగా ఉన్నారని తెలిపారు. అలాగే మెదక్ జిల్లాలోని మెదక్ పట్టణంలో, మెదక్ మండలంలోని బాలానగర్‌లో నూతనంగా విద్యుత్తు సబ్ స్టేషన్లను నిర్మించడంతో మున్ముందు ఎక్కడ కూడా విద్యుత్తు సరఫరాలో ఇబ్బందులు తలెత్తవని అందుకుఅవసరమైన అన్ని ఏర్పాట్లు చేపడుతున్నట్లు వెల్లడించారు. దీంతో పాటు జిల్లాకు అవసరమైన అదనపు విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్లు, పీటీఆర్‌లు పూర్తిస్థాయిలో అందించడం జరుగుతుందని చీఫ్ ఇంజనీర్ బాలస్వామి తెలిపారు. దీంతో పాటు జిల్లాలో విద్యుత్తు సామాగ్రి స్టోర్స్ కూడా అతి త్వరలోనే రానుందని దీంతో ఏమైనా సమస్యలు, అవసరమైన విద్యుత్తు సామాగ్రి ఉంటే దూర ప్రాంతాలకు వెళ్ళకుండా ఇక్కడ నుంచే తీసుకోవడానికి వీలుంటుందని అన్నారు. మెదక్ జిల్లాలో నాణ్యమైన, అంతరాయం లేని విద్యుత్తు అందచేయడానికి ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా తమ విధులు నిర్వహిస్తున్నారని... ప్రస్తుత వేసవి కాలంలో మూడు నెలల పాటు వర్షాకాలంలో కూడా అధికారులు, సిబ్బంది విద్యుత్తు వినియోగదారులకు, రైతులకు అందరికీ అందుబాటులో ఉండి సేవలందించాలని చీఫ్ ఇంజనీర్ బాలస్వామి సూచించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సమీక్ష సమావేశంలో మెదక్ విద్యుత్తు శాఖ జిల్లా సూపరింటెడెంట్ శంకర్‌తో పాటు జిల్లాలో డిప్యూటీ ఎగ్జిక్యూటిఎ ఇంజనీర్లు (డీఈలు) చాంద్‌పాషా, గరుత్మంతరాజు, శ్రీనివాసరావు, ఏడీఈలు మోహన్‌బాబు, ఆయా మండలాల ఏఈలు, సంబంధిత శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 31 వరకు ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులను క్రమబద్ధీకరణ చేసుకోవాలి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**వికారాబాద్ ప్రతినిధి, మార్చి 04(ప్రజా జ్యోతి):**

ఎల్ఆర్ఎస్ ప్రక్రియను సులభతరం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వం కొన్ని నూతన నిర్ణయాలు తీసుకున్నదని, ఎల్ఆర్ఎస్ ప్లాట్ రిజిస్ట్రేషన్ సమయంలో రుసుము చెల్లించి, క్రమబద్ధీకరణ చేసుకోవచ్చని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. మంగళ వారము సమీకృత కార్యాలయ సమావేశము హాలు నందు ఏం పి ఓ లు, పంచాయతి సెక్రటరిలతో ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను ఆమోదించే వాటికి మార్చి 31 వరకు క్రమబద్ధీకరణ చేసుకుంటే చెల్లించాల్సిన రుసుములో 25శాతము మినహాయింపు ఉంటుందని, అర్బన్, రూరల్, గ్రామా పంచాయతిలలో లే అవుట్ రేగులరైజేషన్ 25 శాతంఉ స్కీంపై అవగాహనా కలిపించుకొని, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా క్రమబద్ధీకరణ చేసుకోవాలని సూచించారు, మార్చి 31 వరకు ప్రభుత్వం అందించిన అవకాశాన్ని వినియోగించుకొని 25శాతము రాయితీ పొందాలని అన్నారు. ఆగస్టు 26, 2020 వరకు 10 శాతము ప్లాట్లు విక్రయించిన లేఔట్ లను క్రమబద్ధికరించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని, సబ్ రిజిస్టర్ ద్వారా నిర్ణయిత నమూనాలో సేకరించిన దరఖాస్తులు ఎల్ఆర్ఎస్ కోసం మున్సిపల్ శాఖకు వివరాలు పంపించి, క్రమబద్ధీకరణ చేస్తామన్నారు. మున్సిపల్, కల్లెక్ట్రేట్ కార్యాలయాల్లో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేస్తామన్నారు.




క్రమబద్ధీకరించని భూములలో ఎటువంటి రిజిస్ట్రేషన్లకు, నిర్మాణాలకు అనుమతించడం ఉండదని, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా క్రమబద్ధీకరణ చేసుకోవాలని, మార్చి 31 వరకు ప్రభుత్వం అందించిన అవకాశాన్ని వినియోగించుకొని 25 శాతము రాయితీ పొందాలని తెలిపారు. మండలం వారిగా పెండింగ్ ఉన్న వాటి వివరాలు అడిగి తెలుసు కున్నారు, ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ లింగ్యా నాయక్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, జిల్లా పంచాయతి అధికారి జయసుధ, జాకీర్ అహమ్మద్, బలరాం నాయక్, వెంకటయ్య, విక్రం సింహ రెడ్డి మున్సిపల్ కమీషనర్లు, సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.

# తెలంగాణ గురుకుల పాఠశాల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

- తెలంగాణ శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్
- చిలుకూరు తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాల భవనం శిధిలవస్థ
- నూతన భవనం నిర్మించాలని వినతిపత్రం అందజేస్తున్న
- చిలుకూరు పేరెంట్స్ కమిటీ సభ్యులు

**మొయినాబాద్ మార్చ్ 04 (ప్రజా జ్యోతి )**

తెలంగాణ గురుకుల పాఠశాల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలో చిలుకూరులో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాలలో పేరెంట్స్ కమిటీ సభ్యులు మంగళవారం నాడు హైదరాబాదులో నివాసంలో తెలంగాణ శాసన సభపతిని కలిసి వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం ఇటీవల మెస్ కాస్మెటిక్స్, పెంచిన ప్రభుత్వాని కి పేరెంట్స్ కమిటీ తరఫున విద్యార్థుల పక్షాన ధన్యవాదాలు తెలిపారు గత 1983 లో నిర్మించినటువంటి భవనం దాదాపుగా 42 సంవత్సరాలు పైబడి నేడు శిథిలావస్థలో ఉంది హాస్టల్లో పిల్లలు భవనం దగ్గర పెక్కులు ఊడిపోవడంతో భయభ్రాంతులకు గురవుతున్నారు పాఠశాల కళాశాల విద్యార్థులు 650 మంది విద్యార్థులు బడుగు బలహీన వర్గాల విద్యార్థులు చదువుకుంటున్నారు కాబట్టి తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిలుకూరు పాఠశాలకు వచ్చినప్పుడు అన్ని రకాలుగా ప్రభుత్వం గురుకుల పాఠశాలను అభివృద్ధి పదంలో



నడిపిస్తామని వారు హామీ ఇచ్చారు మీ పక్షాన తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులకు నూతన భవనం మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో చిలుకూరు పేరెంట్స్ కమిటీ ఉపాధ్యక్షులు బి.శ్రీనివాస్, సహాయ కార్యదర్శి కోడి దశరథ్, సంయుక్త కార్యదర్శి కమ్మరి ప్రవీణ్, చారి, జీంద్రాల సాయన్న,నక్క మాణిక్యం, గురుకుల పాఠశాల అన్న పూర్వ విద్యార్థులు పానగారి వాసు, జర్నలిస్ట్ జగదీష్, పంబల రవీందర్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు..

# ఎమ్మెల్సీ గెలుపు... బిజెపి శ్రేణుల సంబరాలు రానున్న రోజుల్లో తెలంగాణలో బిజెపి రావడం ఖాయం

- బిజెపి మండల అధ్యక్షులు అత్తేలి అనంత్ రెడ్డి

**చేవెళ్ల మార్చి 04(ప్రజా జ్యోతి):**



ఉమ్మడి కరీంనగర్, నిజామబాద్, మెదక్, అదిలాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓట్లతోనే విజయం సాధించిన తపస్ టీపియుఎస్ బలపరిచిన బీజేపీ అభ్యర్థి మల్క కొమురయ్య గెలుపొందిన సందర్భంగా చేవెళ్ల మున్సిపాలిటీ కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులతో కలిసి సంబరాలు జరిపారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. బాణాసంచ పేలుస్తూ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా అనంత్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణలో ప్రజలంతా బిజెపిని ఆదరిస్తున్నారని ఎమ్మెల్సీ గా మల్క కొమురయ్య గెలుపే నిదర్శనం అని అన్నారు. రాబోయే రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజలంతా మోడీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని అన్నారు. మల్క కొమరయ్యను ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా గెలిపించిన పట్టభద్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుంచం శ్రీనివాస్, అద్దెట్ల శ్రీనివాస్, రాష్ట్ర ఎండోమెంటల్ సభ్యుడు కేశపల్లీ వెంకట్ రాంరెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యుడు శర్వలింగం, సీనియర్ నాయకుడు కృష్ణ గౌడ్, జి. జయశంకర్ గౌడ్, సి. శ్రీనివాస్, చేగురి ప్రవీణ్ రెడ్డి, బీజేవైఎం మండల అధ్యక్షుడు పత్తి సత్యనారాయణ, పీసరి శ్రీకాంత్ రెడ్డి, ఇంద్రసేన రెడ్డి, కృష్ణ, పెద్దోళ్ల దయాకర్, సందీప్ గౌడ్, ధనుష్ రెడ్డి, మహేందర్, సంజీవ్ రెడ్డి, భార్గవ్ రెడ్డి, మచ్చేందర్ రెడ్డి, అభిలాష్ బాబు, బీజేవైఎం టౌన్ ప్రెసిడెంట్ బండారి చంద్రశేఖర్ రెడ్డి, అల్లాడ అభిశేఖర్ రెడ్డి, ప్రకాష్, జగదీశ్వర్ రెడ్డి, నాగేష్, సంజీవరెడ్డి, శ్రీపతి, జయసింహా రెడ్డి, శేఖర్, జి.అఖిల్, జి విష్ణు, సిహ్ శ్రీనివాస్, దామోదర్ చారి, మహేష్ చారి తదితరులు పాల్గొన్నారు.

# సురంగల్ లో శత సప్త చండీయాగం

- కట్టమైసమ్మ ఆలయంలో సాముహిక కుంకుమ అర్చన




**మొయినాబాద్, మార్చి 04 (ప్రజా జ్యోతి )**

మొయినాబాద్ మున్సిపాలిటి పరిధిలోని సురంగల్ గ్రామంలో పెద్ద చెరువు కట్ట మీద కట్టమైసమ్మ దేవాలయం పునఃప్రతిష్టాపన మహొూత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆలయాన్ని పునఃప్రతిష్టాపన చేసి రెండు సంవత్సరాలు పూర్తి చేసుకుని మూడవ ఏడాదిలోనికి అడుగుపెట్టింది. అయితే మంగళవారం ద్వితీయ వార్షికోత్సవ మహొూత్సవం నిర్వహించారు. వార్షికోత్సవంలో భాగంగా అమ్మవారికి అర్చన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు- వేదపండితులతో శత సప్త చండీయాగం నిర్వహించారు. అనంతరం మహిళలతో అమ్మవారికి కుంకుమార్చన కార్యక్రమాన్ని కన్నుల విందుగా నిర్వహించారు. వార్షికోవత్సంలో పాల్గొన్న భక్తులకు అన్నదానం నిర్వహించారు. హొూమం కార్యక్రమాన్ని ఆదాయ పన్ను శాఖ మాజీ అధికారి రాములు, కె మల్లేష్ గౌడ్ దంపతుల చేతులు మీదుగా నిర్వహించారు. కార్యక్రమం లో వ్యాపార వేత్త జైపాల్ రెడ్డి, ఆలయ నిర్వాహకులు కె మల్లేష్ గౌడ్, జి నర్సింహ్మారెడ్డి, మాజీ సర్పంచ్ ఏ లావణ్యభాస్కరాచారి, మాజీ ఎంపీటిసి ఈగ రమాదేవిరవీందర్రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ గడ్డం అంజిరెడ్డి, మాజీ వార్డు సభ్యులు గడ్డం వెంకట్ రెడ్డి, నిర్దుల మహేందర్ ర్రెడ్డి, మల్లేష్, మైసయ్య, జి మహేందర్రెడ్డి, సీనియర్ నాయకులు కొంగరి నర్సింహ్మారెడ్డి, పెద్ద వెంకట్ రెడ్డి, భాస్కరాచారి, ఈగ రవీందర్రెడ్డి, పోతుల ప్రభుయాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# వెంకన్న స్వామిని దర్శించుకున్న మున్సిపాలిటీ ప్రత్యేక అధికారి శ్రీధర్

- జాతరలో సదుపాయాల పరిశీలన



**చేవెళ్ల మార్చి 04(ప్రజా జ్యోతి):**

చెవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం మహాశివరాత్రి ఉత్సవాలలో భాగంగా మున్సిపాలిటీ ప్రత్యేక అధికారి శ్రీధర్ వెంకటేశ్వర స్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఆలయ పండితులు మున్సిపాలిటీ అధికారికి వేద ఆశీర్వ చనం అందించారు. అనంతరం ఉత్సవాల సందర్భంగా జాతరలో ఏర్పాటుచేసిన మంచినీటి సరఫరా వీధిదీపాలు మొదలైన సౌకర్యాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మున్సిపాలిటీ కమిషనర్ పూర్ణచందర్, కార్యదర్శి రాఘవేందర్ మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆలయంలో చోరీ కేసును చేదించిన మెట్టు పోలీసులు



అబ్దుల్లాపూర్ మెట్టు మార్చి04(ప్రజా జ్యోతి)

అబ్దుల్లాపూర్మెట్ పిగ్లీపూర్ గ్రామంలో కొలువై ఉన్న శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో గుర్తు తెలియని దుండగులు చొరబడి సుమారు 15 కిలోల వెండి వస్తువులు అపహరించుకు వెళ్లారని ఆలయ పూజారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించామని అబ్దుల్లాపూర్మెట్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ అంజి రెడ్డి తెలిపారు. ఈ క్రమంలో మంగళవారం ఉదయం ఐదున్నర గంటల సమయంలో ఔటర్ రింగ్ రోడ్డు దగ్గర వాహనాల తనిఖీ చేస్తుండగా ఇద్దరు వ్యక్తులు ఒక బ్యాగ్ బైక్ పైన పట్టుకొని వెళుతున్నాడాన్ని గమనించి వారిని ఆపి తనిఖీ చేయగా వారి వద్ద ఉన్న బ్యాగులో బిస్కెట్ రూపంలో వెండి లభించింది. దీనిపై పోలీసులు వారిని ప్రశ్నించగా నోరు మెదపకపోవడంతో పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చి విచారించారు. తమ విచారణలో మేడ్చల్ కు చెందిన మహమ్మద్ ఇంత్యాజ్ షరీఫ్, మెదక్ జిల్లాకు చెందిన రంగ వేణుగా గుర్తించారు. ఇరువురు ఒకే గ్రామానికి చెందిన వ్యక్తులు కావడంతో చెడు వ్యసనాలకు జల్సా లకు అలవాటు పడి కష్టపడకుండా ఎక్కువ డబ్బులు సంపాదించాలని అత్యాశతో దేవాలయాలలో దొంగతనాలు చేయాలని నిర్ణయించుకొని గూగుల్ మ్యాప్ ద్వారా గ్రామ శివారు ప్రాంతాల్లో ఉన్న ఆలయాలను అక్కడ విగ్రహాల కొలంకరించిన ఆభరణాల ఫోటోలను తీసుకొని రాత్రి వేళల్లో ఆలయాల తలుపుల తాళాలను పగులగొట్టివెండి బంగారు ఆభరణాలను తస్కరించి జల్సాలు చేసుకుంటారని తెలిపారు. పిగ్లీపూర్ ఆలయంలో కూడా చోరీకి పాల్పడింది తామేనని నేరాన్ని ఒప్పుకున్నారని,వీరు చోరీ చేసిన వెండి బంగారు ఆభరణాలను ముక్కలుగా కరిగించి వాటిని బిస్కెట్ రూపంలోకి మార్చి వాటిని విక్రయించడానికి విజయవాడకు వెళుతుండగా అదుపులోకి తీసు కొని వీరి వద్ద నుండి 20 కిలోల వెండి బిస్కెట్లు, ఒక బైకు స్వాధీనం చేసుకొని రిమాండ్కు పంపించినట్లు ఇన్స్పెక్టర్ అంజిరెడ్డి తెలిపారు. చోరీ జరిగిన తక్కువ వ్యవధిలోనే నేరస్తులను అదుపులోకి తీసుకున్న అబ్దుల్లాపూర్ మెట్టు పోలీసులను పిగ్లీ పూర్ గ్రామస్తులు అభినంది ంచారు. అబ్దుల్లాపూర్మెట్ పోలీస్ స్టేషన్ ఎస్సై బధ్యానాయక్ పాల్గొన్నారు.

## పుష్కరిణిలో స్నానం చేస్తూ వ్యక్తి మృతి

చేవెళ్ల మార్చి 04 (ప్రజా జ్యోతి ):



చేవెళ్ల శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో జరిగే శివరాత్రి జాతర ఉత్సవాల కోసం వచ్చి పుష్కరిణికి వెళ్లి స్నానం చేస్తుండగా వ్యక్తి మునిగి మృతి చెందిన ఘటన మంగళవారం చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. చేవెళ్ల పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... చేవెళ్ళ మండల పరిధిలోని కిష్టాపూర్ గ్రామంలో ఉంటు కూలి పని చేస్తూ జీవనం కొనసాగించే బిచ్చప్ప తండ్రి లేట్ మల్లప్ప వయసు 40, మంగళవారం ఇంట్లో భార్యతో చేవెళ్ల జాతరకు వెళ్దామని చెప్పగా సాయంత్రం వెళ్దామని అనుకున్నారు. అనంతరం భార్య కూలి పనికి వెళ్లింది. భార్య సాయంత్రం తిరిగి వచ్చేసరికి తన భర్త ఇంటి దగ్గర లేడు. చేవెల్లకు వెళ్ళాడేమో వస్తాడని ఎదురు చూస్తుండగా చేవెళ్ల పుష్కరిలో పడి మృతి చెందారని ఆమె బంధువు ల ద్వారా తెలిసింది. భార్య వెంబడి ప్రభుత్వాసుపత్రికి వచ్చి చూడగా భర్త బిచప్ప చనిపోయి ఉన్నారు. పుణ్యం కోసం వస్తే ప్రాణమే పోయిందని భార్య బోరుణ విలపించింది. ఈ ఘటన పై చేవెళ్ల పోలీసులు కేసు నమోదు చెశారు.

# ఫార్మాసిటీ రద్దుపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించాలి

- సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ
- ఫార్మా భూములపై ప్రభుత్వ వైఖరి స్పష్టం చేయాలి
- ఫార్మా భూ నిర్వాసితుల సమస్యలపై సమావేశం
- కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి
- ఫార్మాతో ముప్పువాటిల్లే పరిస్థితులపై అభిప్రాయాలు
- బలవంతపు భూసేకరణ సిపిఎం పార్టీకి వ్యతిరేకం
- భూములు ఇవ్వని రైతుల వివరాలు రికార్డుల్లో నమోదు చేయాలి




యాచారం, మార్చి 04 (ప్రజాజ్యోతి):

ఫార్మాసిటీ పేరుతో దాదాపు 20 వేల ఎకరాలు రైతుల వద్ద నుంచి తక్కువ ధరలకు బలవంతంగా భూముల్ని ఆక్రమించేలా గత ప్రభుత్వం చేసిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. ఫార్మాసిటీ భూ నిర్వాసిత రైతులతో మంగళవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మేడిపల్లిలో సమావేశం నిర్వహించారు. అంతకన్నా ముందు గ్రామంలో పర్యటించి పచ్చటి పంట పొలాలను పరిశీలించడంతోపాటు రైతుల, ప్రజల సమస్యలను జాన్ వెస్లీ అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో ముందుగా పలువురు నాయకులు, రైతులు మాట్లాడారు. కాలుష్య కాసారాలను ఉత్పన్నం చేసే ఫార్మాసిటీ ఏర్పాటుతో ఇక్కడి ప్రాంత ప్రజల, రైతులకు ముప్పు వాటిల్లే పరిస్థితులపై అభిప్రాయాలను తెలిపారు. అనంతరం జాన్ వెస్లీ మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఫార్మాసిటీని రద్దు చేస్తామని తద్వారా సేకరించిన భూములన్ని తిరిగి ఇస్తామని ఇక్కడి ప్రాంత రైతులకు హామీ ఇచ్చిందని హామీని నిలబెట్టుకోకుండా ఫోర్త్ సిటీ పేరుతో భూములను ఆక్రమించుకునేలా సీఎం రేవంత్ రెడ్డి కొనసాగిస్తున్నారని అన్నారు. ఫార్మాసిటీని రద్దు చేస్తామని బహిరంగంగా చెబుతూనే కోర్టులో మాత్రం భూసేకరణను కొనసాగించడానికి అనుకూలంగా ప్రభుత్వం వ్యవహరిస్తుందని మండిపడుతూనే ఫార్మా భూములపై ప్రభుత్వ వైఖరిని స్పష్టం చేయాలని అన్నారు. బలవంతపు భూసేకరణను సిపిఎం వ్యతిరేకిస్తుందన్నారు. భూములు ఇవ్వమని కోర్టుకెళ్లిన రైతుల వివరాలు రికార్డుల్లో లేకుండా చేసిందని కోర్టులో కేసు వేసిన రైతులందరి వివరాలను రికార్డుల్లో నమోదు చేసి రైతు రుణమాఫీ, రైతు భరోసా, రైతు బీమా వర్తింపజేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని క్రమంలో ఈ ప్రాంత రైతులని సమీకరించి సదస్సు నిర్వహించి భవిష్యత్తు పోరాట కార్యాచరణను రూపొందిస్తామని అన్నారు. రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోకపోతే ఈ ప్రాంతం నుంచి పాదయాత్ర ప్రారంభించి సీఎం ఇంటిని ముట్టడించడంలో రైతులు వెనకాడరని అన్నారు. గ్రామంలో పర్యటన క్రమంలో అనేక సమస్యలు దృష్టికి వచ్చాయని ఈ ప్రాంతంలో రేషన్ కార్డులు, పింఛన్లు, ఇండ్లు, ఇండ్ల స్థలాలు రాక పేదలెందరో ఇబ్బందులు పడుతున్నారని ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య, సీనియర్ నాయకులు మధుసూదన్ రెడ్డి, మండల కార్యదర్శ ఆల్లంపల్లి నరసింహ, జిల్లా కమిటీ సభ్యులు, అంజయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యులు బ్రహ్మయ్య, ఆల్లంపల్లి, జంగయ్య, చందు నాయక్, మండల కమిటీ సభ్యులు దంతుక పెద్దయ్య, కావలి జగన్, పిరటి వెంకటయ్య, తావు నాయక్, విప్లవ్ కుమార్, బాలరాజు, నాయకులు, కార్యకర్తలు రైతులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఉష్ణోగ్రతలకు అనుగుణంగా వరి సాగుకు నీళ్ళందించాలి

- మండల వ్యవసాయ అధికారి రవినాద్

యాచారం, మార్చి 04 (ప్రజాజ్యోతి):



మండలంలోని పలు గ్రామాల్లో వ్యవసాయ అధికారులు పర్యటించి వరి సాగు చేసే రైతులకు వేసవి దృష్ట్యా పలు సూచనలు చేశారు. మంగళవారం మంతన్ గౌరెల్లి, మంతన్ గౌడ్, నల్లవెల్లి, నందివనపర్తి, చింతపట్లలో వరి సాగు చేస్తున్న రైతుల పంట పొలాలను మండల వ్యవసాయ అధికారి రవినాథ్ వ్యవసాయ విస్తరణ అధికారులతో కలిసి పరిశీలించారు. వేసవిలో ఎండల తీవ్రతతో పెరుగుతున్న ఉష్ణోగ్రతలకు అనుకూలంగా వరి పైరుకు నీటిని అందించాలని సూచించారు. నీటిని పొదుపుగాను అవసరానికి అనుకూలంగాను ఉంచాలని నీటిని వృధాగా వదలవద్దని అన్నారు. ఒకవేళ నీటి లభ్యత తక్కువగా వుంటే మడుల్లో నీరు తడిగా ఉండేలా చూసుకోవాలన్నారు. ఈ రబీ సీజన్లో వరి సాగులో నీటి యాజమాన్య పద్ధతుల్ని పాటిస్తూ పొదుపుగా వాడాలని కోరారు. కార్యక్రమంలో ఏఈవోలు వసంత, సంతోష్ కుమార్, రైతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల ఏర్పాట్లు పూర్తి

కోహెడ, మార్చి 03 (ప్రజా జ్యోతి):



కోహెడ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2025 మార్చి 5వ తేదీ (బుధవారం) ఈరోజు, రేపటి నుండి ఇంటర్మీడియట్ ప్రథమ మరియు ద్వితీయ సంవత్సర పబ్లిక్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ పరీక్షల కోసం అన్ని రకాల సౌకర్యాలు పూర్తిచేయడం జరిగిందని కళాశాల చీఫ్ సూపరింటెండెంట్ కోతి యాదగిరి అన్నారు. ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర పరీక్షలలో తెలుగు మరియు సంస్కృతం కోసం మొత్తం 301 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. పరీక్షల సజావుగా నిర్వహణ కోసం కళాశాల చీఫ్ సూపరింటెండెంట్ మరియు డిపార్ట్మెంటల్ అధికారి విద్యాసాగర్ అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు తెలిపారు. పరీక్షల సందర్భంగా విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో భార్యాభర్తల మృతి

అల్లాదుర్గం మార్చి 04 (ప్రజాజ్యోతి)

అల్లాదుర్గం.. అల్లాదుర్గం మండలంలోని చిల్వర్ సమీపంలోని 161 జాతీయ రహదారిపై కారు ఢీకొని భార్యాభర్తలు దుర్మరణం చెందారు. పోలీసుల, స్థానికుల కథనం ప్రకారం అల్లాదుర్గం గ్రామానికి చెందిన బండ సాయిలు ( 50), బండ మానెమ్మ ( 48) ద్విచక్ర వాహనంపై బొడ్మెట్పల్లి మార్కెట్ నుండి తిరిగి వస్తుండగా చిల్వర్ 161 జాతీయ రహదారిపై కారు ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. పోలీసులు సంఘటన స్థలాన్ని చేరుకొని విచారణ చేపట్టారు. భార్యాభర్తలు మృతి చెందడంతో అల్లాదుర్గం కాన్సిరాం నగర్ ,లో విషాదఛాయలు అలుముకున్నాయి. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వివరించారు.



## వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి చేసామని చెప్పిన ఎమ్మెల్యే ఇప్పుడు అభివృద్ధి పై మాట్లాడడం ఏంటి...

**- ఎన్నికలలో 90% అభివృద్ధి చేషామని చెప్పిన ఎమ్మెల్యే అభివృద్ధిపై మాట్లాడడం విడ్డూరంగా ఉంది**

**- తెరాస ప్రజా ప్రతినిధులు అభివృద్ధిపై చేస్తున్న విమర్శలపై కాంగ్రెస్ పార్టీ నాయకులు ధ్వజం**

కూకట్ పల్లి, మార్చి 04 (ప్రజా జ్యోతి) :

కూకట్ పల్లి నియోజకవర్గం లో అభివృద్ధి సంక్షేమం జరగడం లేదంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు కాంగ్రెస్ ప్రభుత్వం పైన తెరాస నాయకులు, స్థానిక శాసనసభ్యుడు చేస్తున్న విమర్శలను కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు గట్టిగా తిప్పికొట్టారు. తెరాస ప్రజా ప్రతినిధులు చేస్తున్న విమర్శలపై కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, పట్లోళ్లనాగిరెడ్డి, మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి, ఏఐసిసి ప్రోటోకాల్ ప్రతినిధి సూరజ్ తివారి, డివిజన్ ప్రెసిడెంట్ కుక్కల రమేష్ మంగళవారం బాలానగర్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఓ వీడియోను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు గత తెరాస ప్రభుత్వాన్ని విమర్శిస్తూ ఎన్నికల ముందు 90% అభివృద్ధి చేశామని చెప్పిన ఎమ్మెల్యే ఇప్పుడు ఉదయం పార్కులు, స్మశానాలు తిరిగి వాటిని అభివృద్ధి చేయాలని చెప్పడం తమ టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండగా ఏమీ చేయలేదని చెప్పడమే అవుతుందన్నారు. ఉదయం గంట పాటు మాత్రమే నియోజకవర్గ పరిధిలోని ప్రజలకి అందుబాటులో ఉండే ఎమ్మెల్యే తాను చేసిన అభివృద్ధి ఏమి లేకపోవడంతో ఇప్పుడు నిద్రలేచి అది చేయండి ఇది చేయండి అంటూ మీడియా ముందుకు వచ్చి సన్నాయి నొక్కులు నొక్కుతున్నారని కాంగ్రెస్ నాయకులు ఎద్దేవా చేశారు. ఎమ్మెల్యే తో పాటు కార్పొరేటర్ల సైతం ముఖ్యమంత్రి పైన రాష్ట్ర ప్రభుత్వం పైన స్థాయికి మించి ఆరోపణలు చేస్తున్నారని ఇలాంటి ఆరోపణలు మానుకోవాలని లేనిపక్షంలో తీవ్ర పరిణామాలు ఎదుర్కో వాల్సి వస్తుందని వారు హెచ్చరించారు. అభివృద్ధి ఏదైనా జరిగింది అంటే అది కాంగ్రెస్ హయాంలోనే జరిగిందన్నారు. నియోజకవర్గ పరిధిలో తెరాసకు చెందిన ఓ కార్పొరేటర్ శవాలమీద పేలాలు ఏరుకు తిన్నట్టు బాలానగర్‌లో ఓ కంపెనీలో జరిగిన ప్రమాదంలో ఓ వ్యక్తి మరణిస్తే అతని కుటుంబానికి ఇచ్చిన ఏడు లక్షల రూపాయల చెక్కును ఇవ్వకుండా చాన్నాళ్లు సతాయించాడని పోలీసుల జోక్యం చేసుకుంటే కానీ చెక్కును మృతుని కుటుంబ సభ్యులకు ఇవ్వలేదని విమర్శించారు. 10 సంవత్సరాలలో చేయని అభివృద్ధి కేవలం సంవత్సరంలో చేయలేదని శాసనసభ్యుడు విమర్శించడం పై కాంగ్రెస్ నాయకులు ధ్వజమెత్తారు. నాళాలు, చెరువులు, కుంటలు, స్మశాన వాటిక స్థలాలు కబ్జా చేసిన టిఆర్ఎస్ నాయకులు సిగ్గులేకుండా కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేయడం తగదన్నారు. 10 సంవత్సరాల్లో అభివృద్ధిని నిర్లక్ష్యం చేసి మొత్తం తెలంగాణ రాష్ట్రాన్ని దోచేసిన తెరాస నాయకులు ఇప్పుడు అభివృద్ధి అని అరవడం విచిత్రంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మధు, హమీద్ భాయ్, నవాబ్, అజాజ్, క్రాంతి, టైగర్ యాదగిరి, నరేందర్, రాజ్ కుమార్, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.




## బాలాజీ నగర్ డివిజన్ లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**- కూకట్ పల్లి జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ ను కలిసి వినతి పత్రం అందించిన బిజెపి శ్రేణులు**

కూకట్ పల్లి, మార్చి 04 (ప్రజా జ్యోతి) :

కూకట్ పల్లి అసెంబ్లీ పరిధిలోని బాలాజీ నగర్ డివిజన్ లో గత కొన్ని నెలలుగా ఎదుర్కొంటున్న ప్రజాసమస్యలను వెంటనే పరిష్కరించాలని భారతీయ జనతా పార్టీ బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షుడు వినోద్ కుమార్ గౌడ్ అన్నారు. పార్టీ శ్రేణులతో కలిసి మంగళవారం కూకట్ పల్లి జిహెచ్ఎంసి కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ వంశీ కృష్ణ ని మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీలో ప్రధానంగా నెలల తరబడి వెలగని వీధి దీపాలు, పార్కులో పేరుకు పోతున్న చెత్తాచెదారం, అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ వ్యవస్థ, సర్వీస్ రోడ్డుపై ట్రాఫిక్ ఇబ్బందులు వంటి పలు ప్రజాసమస్యలను డిప్యూటీ కమీషనర్ దృష్టికి తీసుకు రాగా వాటన్నింటికీ ఆయన సానుకూలంగా స్పందించి వెంటనే సంబంధిత అధికారులతో సమీక్షించి పరిష్కారిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి శ్రేణులు సోమశేఖర్, భగవవంత్, వేణుగోపాల్, సత్యనారాయణ, సంతోష్, ప్రేమ్, అర్జున్, జగదీష్, రేణుక తదితరులు పాల్గొన్నారు.




## నూతన విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలను విజయవంతం చేయాలి

**- గాయత్రి ఉపాసకులు, రిటైర్డ్ హెచ్ఎం విష్ణుమూర్తి**

యాచారం, మార్చి 04 (ప్రజాజ్యోతి):



యాచారంలోని తిరుమలేశుని గుట్ట సమీపంలోని యజ్ఞవల్క్య ఆశ్రమం వద్ద శ్రీరామ మందిరంలో శ్రీ సీత సమేత శ్రీ రామచంద్ర స్వామి లక్ష్మణ, ఆంజనేయ, నర్మద శివలింగ, శిఖర, ధ్వజస్తంభ నూతనస్థిర విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలను భక్తులు, ప్రజలంతా పాల్గొని విజయ వంతం చేయాలని నిర్వాహకులు గాయత్రి ఉపాసకులు, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు విష్ణుమూర్తి మంగళ వారం తెలిపారు. ఈ నెల 10 నుండి 12 వరకు ప్రతిష్ట మహోత్సవాలు కొనసాగనున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 10న గణపతి పూజతో ప్రారంభమై మంగళహారతి తీర్థప్రసాదాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు, 11న ప్రాతఃకాల పూజలు, మండలంలో పూజలు, మండప హెూమాలు ఇతర కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు ఈనెల 12న ప్రాతఃకాల పూజలు, యంత్ర ప్రతిష్ఠ, విగ్రహ ప్రతిష్ఠ, మూర్తి హెూమాలు, బలిహరణం, బింబ దర్శనం,గోదర్శనం ఇతర కార్యక్రమాలు జరగనున్నట్లు పేర్కొన్నారు. ప్రతిష్ట మహోత్సవాల్లో భక్తులు, ప్రజలు పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామి కృపకు పాత్రులు కావాలని విజ్ఞప్తి చేశారు.

## ఇంటర్మీడియట్ పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు ఆల్ ది బెస్ట్

**- బషీరాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ జి మాధవరెడ్డి**

బషీరాబాద్ మార్చి 04 ప్రజా జ్యోతి



బషీరాబాద్ మండలం నుండి ఇంటర్మీడియట్ పరీక్షలు రాస్తున్న విద్యార్థిని విద్యార్థులు, ఒత్తిడి ఆందోళన కు గురికాకుండా ప్రశాంతం గా పరీక్షలు రాయాలని ప్రతి ఒక్కరూ మంచి ఫలితాలు సాధించాలని కోరుకుంటూ ఆల్ ది బెస్ట్ అని మార్కెట్ కమిటీ చైర్మన్ జి మాధవరెడ్డి అన్నారు. ఒక ప్రకటనలో మార్కెట్ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ తాండూర్ నియోజకవర్గం నాలుగు మండలాల నుంచి రాస్తున్న ఇంటర్మీ డియట్ విద్యార్థిని విద్యార్థులు బాగా చదివి సరియైన సమానికి పరీక్ష కేంద్రాలకు ముందుగానే వెళ్లి ఎలాంటి ఒత్తిళ్లకు గురి కాకుండా ఆత్మవిశ్వాసంతో , ప్రశాంతంగా పరీక్షలు బాగా రాసి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు. అదేవిధంగా మీకు బోధించిన ఉపాధ్యాయుల, మీ తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలని పేర్కొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ముగ్గురికి జైలు శిక్ష, తొమ్మిదిమందికి జరిమానా

కోహెడ, మార్చి 03 (ప్రజా జ్యోతి):

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో దొరికిన ముగ్గురు వ్యక్తులకు ఏడు రోజుల జైలు శిక్ష, మరో తొమ్మిది మందికి జరిమానా విధించినట్లు కోహెడ పోలీసులు తెలిపారు.కోహెడ పోలీస్ స్టేషన్ పరిధిలో 2024 ఫిబ్రవరి నెలలో పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో పట్టుబడ్డ బోనాల సురేష్ (28, శనిగరం), గట్టు బాబు (35, రామచంద్రాపూర్), సంపత్ (38,) లను కోర్టులో హాజరు పరచగా, హుస్నాబాద్ అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఏ. కృష్ణ తేజ ముగ్గురికి ఏడురోజుల జైలు శిక్ష, మరో తొమ్మిది మందికి జరిమానా విధించారు.ఈ సందర్భంగా కోర్ట్ కానిస్టేబుల్ సంజీవ్‌ను అభినందించినట్లు కోహెడ ఎస్ఐ అభిలాష్ తెలిపారు. పోలీస్ శాఖ ప్రజల భద్రత కోసమే డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులపై కఠినంగా వ్యవహరిస్తోందని, ప్రజలు నిబంధనలు పాటించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.